నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com ఎడిటర్: బైస దేవదాస్ సెల్:9000065433 E-mail:netinijam93@gmail.com

హైదరాబాద్ మంగళవారం 5-5-2026 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93 Postal No.HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-500 001. సంపుటి :32 సంచిక:206 పేజీలు:6 వెల: రూ.1/-

నేటి కందం- నేటికి అందం

మారని పోషక విలువలు
తోరముగా నున్నయట్టి తోయధి యనుచున్
ధారుణి మిక్కిలిగ పొగడె
తీరుగ వెలుగొందు భారతీయుల జున్నున్ !!

(భారతీయుల జున్నుకు అనేక పతకాలు బహుమతులు రావడమే కాక అంతర్జాతీయ గుర్తింపు కూడా రావడం సంతోషంగా ఉందని భారత ప్రజలందరూ అనుకుంటున్నారు.)

-రాధశ్రీ
సెల్:9494481210

మూడు రాష్ట్ర ప్రభుత్వాల
మార్చేసిన ప్రజల తీర్పు
పరిపాలన ఏ దిశకు
పట్టుకెళ్లుతుందో మార్పు.
ప్రగతి ప్రజాస్వామ్య స్వేచ్ఛ
పరిధవిల్లితేనే హితం
సంక్షేమం అభివృద్ధి
సాగకుంటే భవిత ఖతం.

-వేల్పుల నారాయణ
9440433475



సీఎం పీఠంపై విజయ్

-టీవీకేకు మెజార్టీ స్థానాలు
-కాంగ్రెస్, పీఎంకే మద్దతు కోసం విజయ్ ప్రయత్నాలు
-అభిమాన సంఘాల బలంతో ఘన విజయం
-సీనీ నటులకు పట్టం కట్టడం తంబీలే టాప్

చెన్నై, మే 4: తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే చీఫ్ ఎంకే స్టాలిన్ ఓటమి పాలయ్యారు. అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అభ్యర్థి వీఎన్ బాబు చేతిలో ఆయన పరాజయాన్ని చవిచూశారు. కొళత్తూరు నియోజకవర్గం నుంచి ఎంకే స్టాలిన్ పోటీ చేశారు. పోటీ ఇచ్చింది. తిరుచిరాపల్లి, తాంజావూరు, కరూర్, పెరంబలూరు, అరియాలూరు, నాగఎట్టణం, తిరువరూరు, పుదుకొట్టై, మలదుతరై జిల్లాలో టీవీకే మేటి ప్రదర్శన ఇచ్చింది.

తమిళనాడులో విజయ్ పార్టీ బ్లాక్‌బస్టర్ హిట్.. స్టార్ నుంచి సీఎం దాకా.. 49 ఏళ్ల తర్వాత కొత్త రికార్డు

1996 తర్వాత ఆయన అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోవడం ఇదే తొలిసారి. ఇక టీవీకే చీఫ్ విజయ్.. పెరంబూరు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. తాజా సమాచారం ప్రకారం టీవీకే అత్యధిక స్థానాల్లో ఆధిక్యంలో ఉన్నది. ఈసీ వెబ్‌సైట్ ప్రకారం 108 స్థానాల్లో టీవీకే, 59 స్థానాల్లో డీఎంకే, 44 స్థానాల్లో అన్నాడీఎంకే అభ్యర్థులు లీడింగ్‌లో ఉన్నారు. ఇంకా కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతోంది.

తమిళనాడు ఉత్తర జిల్లాలో టీవీకే అద్భుత ప్రదర్శన ఇచ్చింది. చెన్నై, చంగల్‌పట్టు, కంచీపురం, తిరువల్లూరులో విజయ కేతనం ఎగురవేసింది. వాస్తవానికి ఈ ప్రాంతాల్లో ద్రావిడ్ పార్టీల ఆధిపత్యం ఉండేది. సెంట్రల్ తమిళనాడులోనూ టీవీకే మంచి నాంది పలికారు. అదే ఏడు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పార్టీ ఘన విజయం సాధించింది. దీంతో ఆయన సీఎం అయ్యారు. 1987లో ఆయన మరణించే వరకు.. అంటే పదేళ్లపాటు తమిళనాడు సీఎంగా పని చేశారు. తన ఫ్యాన్స్‌ను రాజకీయాల్లో ఓటర్లుగా మార్చు కుని ఆయన విజయం సాధిం చారు. అయితే, ఆ తర్వాత ఎవరూ తమిళనాడులో నటులుగా వచ్చి సీఎం పదవి చేపట్టలేదు. ఇతరులు పార్టీలు స్థాపించినప్పటికీ, ఎంజీఆర్‌లా విజయం సాధించలేదు.

1977 నుంచి ఇప్పటివరకు 49 ఏళ్లలో తమిళ సినీ నేపథ్యం నుంచి ఎవరూ రాజకీయాల్లో అనుకున్నంతగా రాణించ లేకపోయారు. నటిగా ఉన్న జయలలిత సీఎం అయ్యారు. కానీ, ఆమె సొంతంగా పార్టీ పెట్టలేకఎ ాయారు. ఏఐఏడీఎంకే పార్టీలోనే ఎదిగి, ఆ పార్టీ తరఫునే సీఎం అయ్యారు. అయితే, జయలలిత మరణిం చేవరకు బలమైన రాజకీయనేతగా ఉన్నారు. తమిళనాడులో విజయ్ కాంత్, కమల్ హాసన్ వంటి వారు పార్టీ స్థాపించినప్పటికీ పెద్దగా ప్రభావం చూపలేదు. ఇక, తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ పార్టీ స్థాపించే ఆలోచనల్ని విరమించుకున్నారు. కానీ, విజయ్ మాత్రం టీవీకే పార్టీ స్థాపించారు.

సొంతంగా పోటీ చేసి, 2026 అసెంబ్లీ ఎన్నికల్లో విజయం దిశగా దూసుకెళు న్నారు. సినిమా నటులకు తమిళనాడులో ఉన్న ఆదరణకు ఆయన విజయం ఒక ఉదాహరణ. దీంతో తమిళనాడులో 49 ఏళ్ల తర్వాత సినీ పరిశ్రమ నుంచి ఒక స్టార్ స్థాపించిన పార్టీ అధికారంలోకి రాబోతుంది.

ప్రియుడి గొంతు కోసి చంపిన మహిళ

హైదరాబాద్, మే 4: జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని చింతల్ అంబేద్కర్‌నగర్‌లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. పదేళ్లుగా సహజీవనం చేస్తున్న ప్రియుడిని మహిళ అతికిరాతకంగా హత్య చేసింది. శివారెడ్డి (40) అనే వ్యక్తితో అరుణ (35) గత 10 ఏళ్లుగా సహజీవనం చేస్తోంది. ఆమె కొడుకు సాయి రత్నం(19) కూడా వీరితో పాటు నివసిస్తున్నాడు. ఇటీవలి కాలంలో అరుణను శివారెడ్డి వేధింపులకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది. వేధింపులు తట్టుకోలేక అరుణ, తన కొడుకు సాయిరత్నంతో కలిసి శివారెడ్డిని హత్య చేసేందుకు ప్లాన్ చేసింది.

మటన్ కొట్టే కత్తితో శివారెడ్డి గొంతు కోసి చంపిన తల్లికొడుకులు.. మృతదేహాన్ని సంచిలో మూటగట్టి తరలించే ప్రయత్నం చేస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. నిన్న అర్ధరాత్రి ఈ దారుణం జరిగింది. ఈ ఘటనపై జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసి.. నిందితులను అరెస్ట్ చేసి విచారణ చేపట్టారు. పోలీసులు శివారెడ్డి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.

మూడు రాష్ట్రాల్లో విజయం దిశగా బీజేపీ..
అంబరాన్ని అంటుతున్న సంబరాలు..

న్యూఢిల్లీ, మే 4:పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో విజయం దిశగా బీజేపీ దూసుకెళ్తోంది. అస్సాంలో గత రెండు అసెంబ్లీ ఎన్నికల్లోనూ బీజేపీనే విజయ ధ్వంకా మోగించగా.. తాజాగా మూడోసారి విజయకేతనం ఎగరవేస్తోంది. మొత్తం 126 స్థానాలకు గాను బీజేపీ 99 స్థానాల్లో ఆధిక్యం కనబరుస్తోంది. పశ్చిమ బెంగాల్‌లోనూ కమలం పార్టీ సత్తా చాటుతోంది. మొత్తం 294 స్థానాలకు గాను 197 సీట్లలో బీజేపీ ముందంజలో ఉంది.

మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ కేవలం 93 స్థానాల్లోనే ఆధిక్యం ప్రదర్శిస్తోంది. దీంతో పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ విజయం దాదాపు ఖాయమైనట్లు కనిపిస్తోంది. ఈ సందర్భంగా అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో, అలాగే దేశవ్యాప్తంగా బీజేపీ శ్రేణుల సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. కాషాయ దుస్తుల్లో రోడ్లపైకి వచ్చిన ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. డీజే పాటలకు నృత్యాలు చేస్తూ రంగులు పూసుకుంటున్నారు. స్వీట్లు తినిపించుకుంటూ, టపాసులు కాలుస్తూ సంబరాలు చేసుకుంటున్నారు.

ముఖ్యంగా కోల్‌కతాలోని పార్టీ ప్రధాన కార్యాలయం వద్దకు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. రాష్ట్రస్థాయి నేతలూ అక్కడే ఉన్నారు. కాషాయ వస్త్రాలు ధరించిన వారంతా సంప్రదాయ బెంగాలీ సంగీతానికి నృత్యాలు చేస్తున్నారు. హౌరా వంతెన వద్దకు భారీగా చేరుకున్న కమలం శ్రేణులు జై శ్రీరామ్ నినాదాలతో హోరెత్తించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

దేశం మొత్తం బీజేపీ వైపు చూస్తోంది: బండి సంజయ్

కరీంనగర్, మే 4: పశ్చిమ బెంగాల్‌లో ఎన్నో అరాచకాలు జరిగాయని.. బంగ్లా చొరబాటు దారులకు దారులు మూసుకుపోయాయని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. దేశం అంతా బీజేపీని కోరుకుంటోందని ఉద్ఘాటించారు. ఈరోజు (సోమవారం) కరీంనగర్‌లో బండి సంజయ్ పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధాని కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కలలు కంటున్నారని అన్నారు. సీఎం ఎక్కడికి వెళ్తే.. అక్కడ కాంగ్రెస్‌కు ఓటమినేనని ఎద్దేవా చేశారు. కేరళలో ప్రభుత్వంపై వ్యతిరేకత ఉండటంతోనే.. ఈ ఫలితాలు కాంగ్రెస్‌కు కొంత అనుకూలంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. పశ్చిమ బెంగాల్‌లో బీజేపీ రావాలని ప్రజలు కోరుకున్నారని అన్నారు. బీజేపీకి అనలు ప్రచారకర్త రాహుల్ గాంధీనేనని బండి సంజయ్ సెటైర్లు గుప్పించారు

ఈ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయి: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, మే 4:పశ్చిమబెంగాల్‌లో బీజేపీకి విజయం ఖరారైన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర బీజేపీ కార్యకర్తలను అభినందించారు.

వారి కఠోర శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. ఈ ఎన్నికలు ఎప్పటికీ గుర్తుండిపోతాయని చెప్పారు. ప్రజాపాలన అందించాలన్న బీజేపీ అభిమతమే అంతిమంగా పైచేయి సాధించిందని చెప్పారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు.

విజయ్ విజయానికి కీలకం 'మేనిఫెస్టో'

చెన్నై, మే4: తమిళనాడు ఎన్నికల ఫలితాల్లో 'తమిళగ వెట్రి కజగం' ప్రభంజనం సృష్టించింది. ఆ పార్టీ చీఫ్ విజయ్ ప్రకటించిన ఎన్నికల 'మేనిఫెస్టో' విజయానికి కీలకంగా మారింది. ప్రధానంగా మహిళలు, రైతులు, యువత లక్ష్యంగా అనేక హామీలు ఇచ్చారు. 60 ఏళ్లలోపు ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, ఏడాదికి ఆరు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు ఇస్తామని ప్రకటించారు.

కాగా, మహిళల భద్రతకు ప్రత్యేక ప్రభుత్వ శాఖ, ప్రత్యేక మహిళా కోర్టులు వంటివి టీవీకే వాగ్దానం చేసింది. ప్రతి వధువుకు ఒక సావరిన్ బంగారు నాణెం, ఒక పట్టు చీర, తల్లులకు, పుట్టిన శిశువుకు బంగారు ఉంగరం ఇస్తామని హామీ ఇచ్చింది. పాఠశాల మానేసే బాలికల సంఖ్యను తగ్గించడానికి, వారి తల్లులు లేదా సంరక్షకులకు సంవత్సరానికి రూ.15,000 అందజేస్తామని తెలిపింది. మహిళా స్వయం సహాయక బృందాలకు రూ.5 లక్షల వరకు ఒకేసారి ఆర్థిక సహాయం అందిస్తామని పేర్కొంది.

మరోవైపు యువత కోసం 'మేనిఫెస్టో'లో కీలక హామీలను విజయ్ పార్టీ ప్రకటించింది. 12వ తరగతి నుంచి పీహెచ్డీ స్థాయి విద్యార్థులకు రూ.20 లక్షల వరకు పూచీకత్తు లేని రుణాలు ఇస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ నియామ కాలన్నింటికీ ఒక 'పారదర్శక' కాలపరిమితిని వాగ్దానం చేసింది. వట్టభద్రులకు నెలకు రూ.4,000, డిప్లొమా హోల్డర్లకు రూ.2,500 నిరుద్యోగ భృతిని కూడా అందిస్తామని పేర్కొంది.

అలాగే నిరుద్యోగులకు, కార్మికులకు నైపుణ్య శిక్షణతో పాటు ఆదాయ వనరులు సమకూరుస్తామని టీవీకే హామీ ఇచ్చింది. నైపుణ్య శిక్షణ పొందుతున్న నిరుద్యోగ వట్టభద్రులకు నెలకు రూ.10,000, ఐటీఐ డిప్లొమా హోల్డర్లకు రూ.8,000 అందిస్తామని తెలిపింది. 'సీఎం పీపుల్ సర్వీస్ అసోసియేట్' కార్యక్రమంలో భాగంగా గ్రామ స్థాయిలో ఐదు లక్షల మంది యువతకు ఉపాధి కల్పిస్తామని ఆ పార్టీ వాగ్దానం చేసింది. ఈ ఉద్యోగం ద్వారా వారు నెలకు రూ.18,000 సంపాదిస్తారని పేర్కొంది. సిబ్బందిలో 75 శాతం స్థానికులను నియమించుకునే కంపెనీలకు 2.5 శాతం జీఎస్టీ సబ్సిడీ, విద్యుత్ ఛార్జీలపై 5 శాతం రాయితీ లభిస్తుందని పేర్కొంది.

మరోవైపు విజయ్ తన మేనిఫెస్టోలో రైతులకు గణనీయమైన హామీలు ఇచ్చారు. ఐదు ఎకరాల వరకు భూమి ఉన్నవారికి సహకార వ్యవసాయ రుణమాఫీ, ఐదు ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉన్నవారికి 50 శాతం రుణ మాఫీ చేస్తామని పేర్కొన్నారు. అలాగే వరికి క్వింటాలుకు రూ.3,500, చెరకుకు రూ.4,500 చొప్పున చట్టబద్ధంగా మద్దతు ధరను ప్రకటించారు. కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు రూ.10,000 అందించడంతో పాటు సాగుదారుల హక్కుల కార్డును ప్రవేశపెడతామని హామీ ఇచ్చారు. కాగా, ప్రభుత్వ పథకాలన్నీ పొందేందుకు వీలుగా ప్రతి కుటుంబానికి ఒక పౌర ప్రత్యేకాధికార కార్డు అందిస్తామని టీవీకే పేర్కొంది. అలాగే అన్ని ప్రభుత్వ సేవలను సకాలంలో అందించడాన్ని చట్టబద్ధం, తప్పనిసరి చేసే 'సేవా హక్కు చట్టం'ను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. పౌరులు నేరుగా రాష్ట్ర శాసనసభకు విన తి ప్ర త్రా లన ు సమర్పించవచ్చని పేర్కొంది. వాటిలో 5 లక్షల స్పందనలను చర్చకు స్వీకరిస్తామని, 10 వేల సంతకాలతో కూడిన వినతులకు ప్రభుత్వం నుంచి తప్పనిసరి స్పందన లభిస్తుందని వాగ్దానం చేసింది. మరోవైపు దక్షిణ రాష్ట్రంలోని కార్మికుల నిరంతర డిమాండ్ అయిన పాత పింఛను పథకాన్ని పునరుద్ధరించడాన్ని పరిశీలిస్తానని విజయ్ హామీ ఇచ్చారు. ఐదేళ్లు పూర్తి చేసుకున్న తాత్కాలిక ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరిస్తామని, పారదర్శక బదిలీ విధానాన్ని అమలు చేస్తామని మేనిఫెస్టోలో పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది మూలవేతనాన్ని రూ.1 8,000 నుంచి రూ.25,000కు పెంచడంతో పాటు, 'అధిక ఒత్తిడి భత్యం' కింద అదనంగా రూ.1,000 ఇస్తామని చెప్పారు. కృత్రిమ మేధస్సు (ఏఐ) కోసం ఒక ప్రత్యేక మంత్రిత్వ శాఖ వంటి అనేక హామీలు ఇచ్చారు.కాగా, ఏప్రిల్ 16న 95 పేజీల మేనిఫెస్టో విడుదల సందర్భంగా విజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తిరువళ్లువర్ రచించిన తమిళ గ్రంథం 'తిరుక్కురళ్'లోని సూత్రాలైన 'అరం' (సద్గుణం), 'పొరుళ్' (సంపద), 'ఇన్‌బం' (ఆనందం) వంటి వాటిపై ఇది ఆధారపడి ఉందని తెలిపారు.

రూ.లక్షా లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన జీహెచ్ఎంసీ జూనియర్ అసిస్టెంట్

హైదరాబాద్, మే 4: ఇంటి నిర్మాణానికిఅవసరమయ్యే అనువతుల కోసం లంచం డిమాండ్ చేసిన జూనియన్ అసిస్టెంట్‌ను ఏసీబీఅధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. బోరబండ డిప్యూటీ కమిషనర్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా వనిచేస్తున్న బి శ్రీలత సోమవారం బాధితుడి నుంచి రూ. లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు.ఇంటి నిర్మాణానికి మీ సేవ కేంద్రంలో దరఖాస్తు చేసుకునే దశ నుంచి దానిని ప్రాసెస్ చేసి, గృహ నిర్మాణ అనుమతిని అందజేసే దశ వరకు జూనియర్ అసిస్టెంట్ మొత్తం రూ.5 లక్షలు డిమాండ్ చేశారు.

ఇందులో భాగంగా తొలి విడతగా యూసుఫ్‌గూడ చెక్‌పోస్టు వద్ద రూ.లక్షా తీసుకుంటూ ఏసీబీకి చిక్కారు. విధి నిర్వహణలో అవినీతి, అక్రమాలకు పాల్పడినందుకు ఆమెపై కేసు నమోదు చేసి నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.

సర్వేలో పొరపాట్లు జరిగితే తీవ్రంగా పరిగణిస్తాం : ఎమ్మెల్యే పద్మారావుగౌడ్

హైదరాబాద్, మే 4:ఓటర్ల జాబితా సవరణ కోసం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం సజావుగా జరిగేలా ఏర్పాట్లు చేయాలని, పొరపాట్లు జరిగితే తీవ్రంగా పరిగణిస్తామని ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావుగౌడ్ అన్నారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమంపై సోమవారం సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసీ అధికారులతో పద్మారావుగౌడ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మారావుగౌడ్ మాట్లాడుతూ.. ప్రజల్లో అపోహ లను తొలగించాలని, అర్హులం దరి పేర్లను ఓటర్ల జాబితాలో చేర్చాలని అధికారులను కోరారు.బీఎల్ఓలకు కల్పించాల్సిన సదుపాయాలను, చెల్లించాల్సిన బకాయిలపై ఉన్నతాధికారులకు నివేదించాలని సూచించారు. ఓటర్ల సందేహాలను ఎప్పటి కప్పుడు తీర్చుతూ అవగాహన కల్పించాలన్నారు. జాబితాలో ఖచ్చితత్వం ఉండాలని, పేర్లలో లోపాలను సవరించడంలో ఓటర్లు ఇబ్బందులు ఎదుర్కొండా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

ఎట్టి పరిస్థితిలో అర్హులైన వారి పేర్లు గల్లంతు కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశంలో తార్నాక సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధీర్‌సింగ్, అధికారులు సాయిబాబా, మల్లికా ర్జున్, బీఎల్ఓలు, మాజీ కార్పొరేటర్లు హేమ, సునీత, ప్రసన్నల క్ష్మి, శైలజ, నేతలు అలకుంట హరి, ప్రకాష్, కృష్ణ పాల్గొన్నారు.

ఇరు కుటుంబాల్లో విషాదం

అమరావతి, మే 4:కడప జిల్లాలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. ప్రేమజంట వేర్వేరు చోట్ల ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. మనస్పర్థల కారణంగా ఈ దుర్ఘటన జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. చెన్నూరుకు చెందిన హేమశ్రీ, యోగేంద్ర కుమార్ వర్మ మధ్య ఇటీవల విభేదాలు తలెత్తినట్లు సమాచారం. ఈ క్రమంలో యోగేంద్ర వర్మ కడపలోని తన బంధువుల ఇంటి వద్ద ఉరివేసుకుని ప్రాణాలు తీసుకున్నాడు. అదే సమయంలో హేమశ్రీ చెన్నూరులోని తన నివాసంలో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఒకేసారి ఇద్దరూ ప్రాణాలు తీసుకోవడంతో కుటుంబాల్లో విషాదం నెలకొంది. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసు లు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

విజయ్‌ను మనసారా అభినందిస్తున్నా : పవన్‌కల్యాణ్

అమరావతి, మే 4: టీవీకే ను స్థాపించిన అనతికాలంలోనే తమిళనాడులో భారీ విజయాన్ని సాధించిన విజయ్ కు జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభినందించారు. సోమవారం పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, తమిళనాడు, పుదుచ్చేరి రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలుడిన సందర్భంగా ఆయన స్పందించారు.

తమిళనాడులో సింహభాగం ప్రజలు విజయ్‌వైపు మొగ్గుచూపారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ, అన్నాడీఎంకే కూటమి పోరాటం కూడా బలమైనదేనని స్పష్టం చేశారు. పశ్చిమ బెంగాల్‌లో కాషాయం జెండాను ఎగుర వేసేందుకు గత కొన్ని సంవత్సరాలుగా ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా చేసిన కృషి సత్ఫలితాలిచ్చిందని అన్నారు. ఏపీ మంత్రి నారా లోకేశ్ టీవీకే అధినేత విజయ్‌కు అభినందనలు తెలిపారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు

సిద్దిపేట జిల్లా, మే 4 : ఆగి ఉన్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటన కుకునూరుపల్లి మండల పరిధిలో చోటుచేసుకుంది. కరీంనగర్-2 డిపో (TS02UC6 003)కి చెందిన ఆర్టీసీ బస్సు కుకునూరుపల్లి మండలం లకుడారం స్టేజీ వద్ద రాజీవ్ రహదారి వద్ద ఆగివున్న లారీని ఢీకొట్టింది.ప్రమాదం జరిగిన సమయంలో బస్‌లో సుమారు 30 మంది కిపైగా ప్రయాణికులుండగా.. పలువురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 ద్వారా గజ్వేల్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆర్టీసీ బస్సు కరీంనగర్ నుంచి సికింద్రాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

నేటి యువతుల్లో నైపుణ్యాలను పెంచి మంత్రసానుల కొరతను తీర్చలేమా !

(మే 05న "అంతర్జాతీయ మంత్రసాని దినోత్సవం" సందర్భంగా)

గర్భిణీ స్త్రీలకు, ప్రసవ సమయంలోనే కాకుండా బిడ్డ పుట్టిన తర్వాత కాలంలో సంరక్షణ మరియు సహాయాన్ని అందించడంలో మంత్రసానులు ఒక కీలకమైన సేవను అందిస్తారు. మంత్రసాని వృత్తి అంటే గర్భధారణకు ముందు, గర్భధారణ సమయంలో, ప్రసవం, ప్రసవానంతరం మరియు జీవితంలోని తొలి వారాలతో సహా, ప్రసవించే స్త్రీలకు, నవజాత శిశువులకు మరియు కుటుంబాలకు అందించే నైపుణ్యం, జ్ఞానం మరియు కరుణతో కూడిన సంరక్షణ. మంత్రసాని అంటే దేశంలో సక్రమంగా గుర్తింపు పొందిన మంత్రసాని విద్యా కార్యక్రమంలో క్రమం తప్పకుండా చేరి, మంత్రసాని వృత్తిలో నిర్దేశించిన కోర్సును విజయవంతంగా పూర్తి చేసి, మంత్రసాని వృత్తిని అభ్యసించడానికి నమోదు చేసుకోవడానికి మరియు/లేదా చట్టబద్ధంగా లైసెన్స్ పొందడానికి అవసరమైన అర్హతలను సంపాదించిన వ్యక్తి.

అంతర్జాతీయ మంత్రసాని దినోత్సవం-2026 ఇతివృత్తం:

నేటి ప్రపంచం యుద్ధాలు, అంతర్గత సంక్షోభాలను ఎదుర్కొంటోంది. ప్రకృతి వైపరీత్యాలు, సంఘర్షణలు, వాతావరణ మార్పుల దుష్ప్రభావాల విషవలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతోంది. ఈ సంక్షోభాలు మహిళలు, బాలికలు, లింగ వైవిధ్య వ్యక్తులపై అసమాన ప్రభావం చూపుతున్నాయి. ఇవి గర్భధారణ సమస్యలు, లింగ-ఆధారిత హింస వంటి అధిక ప్రమాదాలకు గురికావడమే కాకుండా, అవసరమైన ఆరోగ్య సేవలను పొందే అవకాశాన్ని కూడా పరిమితం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో మారుతున్న కాలానికి అనుగుణంగా మంత్రసానులు తమ వంతు కీలక పాత్ర పోషిస్తున్నారు. మాతా శిశు శ్రేయస్సు కోసం వారు అందించే అమూల్యమైన సేవలను అభినందించడానికి, గుర్తించడానికి, ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం మే 5న "అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం" జరుపుకుంటారు. 2026 అంతర్జాతీయ మంత్రసానుల దినోత్సవం యొక్క ఇతివృత్తం "మరో మిలియన్ మంది మంత్రసానులు". ఇది ఆరోగ్యకరమైన శిశువు, తల్లిని చూడడానికి ఇంకా చాలా మంది మంత్రసానుల ప్రాముఖ్యతను సూచిస్తుంది. అత్యంత క్లిష్టమైన మానవతా పరిస్థితులలో కూడా, వారు 90% వరకు లైంగిక, పునరుత్పత్తి, ప్రసూతి, నవజాత శిశు ఆరోగ్య సేవలను అందించగలరు.

కనీస వనరులతో మంత్రసానులు సురక్షితమైన ప్రసవాలు, ప్రసవానికి ముందు, ప్రసవానంతర సంరక్షణ, గర్భనిరోధక పద్ధతుల అమలు, సమగ్ర గర్భస్రావ సంరక్షణ, లింగ-ఆధారిత హింస బాధితులకు సంరక్షణను అందించగలరు. వారు తల్లిపాలను బిడ్డకు అందించడానికి కూడా మద్దతు ఇస్తారు, నవజాత శిశువులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, విశ్వసనీయమైన పోషణ అందేలా చూస్తారు. అత్యవసర పరిస్థితులలో సురక్షితంగా, ఆరోగ్యంగా ఉండటానికి అవసరమైన జ్ఞానం, సాధనాలతో మంత్రసానులు సమాజానికి అవగాహన కల్పించి, వారిని సిద్ధం చేస్తారు. తమ తమ విధుల్లో ఉన్న మంత్రసానులను అభినందించడానికి, పౌర సమాజం తరపున వారికి హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలియజేయడానికి, సమీపంలోని తల్లి - శిశు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించడం ద్వారా అంతర్జాతీయ మంత్రసాని దినోత్సవాన్ని జరుపుకుందాం.

-మధుపాళీ
9949700037

'సెల్ బ్రాడ్‌కాస్ట్ సిస్టమ్'ను (సీబీఎస్) ప్రారంభించిన కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా

న్యూఢిల్లీ, మే 4:'సెల్ బ్రాడ్‌కాస్ట్ సిస్టమ్'ను (సీబీఎస్) ఈ రోజు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభించారు. కేంద్ర హోంమంత్రి శ్రీ అమిత్ షా మార్గదర్శకత్వంలో జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ), హోం వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంహెచ్ఏ) సహకారంతో టెలికమ్యూనికేషన్ల విభాగం (డీఓటీ) పరిధిలోని సీ-డాట్ (సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్) ఈ స్వదేశీ సాంకేతికతను అభివృద్ధి చేసింది. భారతదేశ అత్యవసర సమాచార వ్యవస్థలను బలోపేతం చేయటం, ప్రజా భద్రతా మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి ఇది ఒక ముఖ్యమైన వ్యవస్థ.

ఈ కార్యక్రమానికి కేంద్ర హోం కార్యదర్శి శ్రీ గోవింద్ మోహన్, టెలికాం కార్యదర్శి శ్రీ అమిత్ అగర్వాల్, ఎన్‌డీఆర్ఎఫ్ డీజీ శ్రీ పియూష్ ఆనంద్, ఎన్‌డీఎంఏ కార్యదర్శి శ్రీ మనీష్ భర ద్వాజ్, కేంద్ర హోంమంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ అనుజ్ శర్మ, ఎన్‌డీఎంఏ సభ్యులు శ్రీ కృష్ణ వత్స హాజరయ్యారు.

టెలికమ్యూనికేషన్ల విభాగం (డీఓటీ), హోం మంత్రిత్వ శాఖ, ఎన్‌డీఎంఏ, సీ-డాట్‌ల సాధించిన ఈ చరిత్రాత్మక విజయంపై కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడుతూ.. "సెల్ బ్రాడ్‌కాస్ట్ సిస్టమ్ ప్రారంభం భారతదేశ విపత్తు నిర్వహణ వ్యవస్థలో ఒక భారీ మార్పును తెచ్చే ఘట్టం. ఇది ప్రజలను రక్షించడంలో కేవలం స్పందించే విధానం నుంచి ముందస్తుగా చర్య తీసుకునే విధానానికి మారడాన్ని తెలియజేస్తోంది. అధునాతన టెలికాం సాంకేతికతలను ఉపయోగించడం ద్వారా సీబీఎస్ వ్యవస్థ లక్షలాది మందికి తక్షణమే దాదాపు నిజ-సమయ, నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాన్ని లక్ష్యంగా చేసుకొని (జియో ట్యాగ్డ్) హెచ్చరికలను అందించడానికి వీలు కల్పిస్తుంది. దీనివల్ల ఎవరూ ఈ విషయంలో వెనుకపడకుండా చూసుకుంటుంది. స్వదేశీ పరిజ్ఞానంతో ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన ఈ పరిష్కారం మన నంసిద్ధతను బలపరుస్తుంది.. స్పందించే విషయంలో సామర్థ్యాలను మెరుగుపరుస్తుంది.. సురక్షితమైన, మరింత దృఢమైన భారత్‌ను నిర్మించాలనే మన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది" అని అన్నారు.

ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని కేంద్ర హోం మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ అనుజ్ శర్మ.. విపత్తు సంసిద్ధత, ఎన్ఎండీఏ చేపడుతున్న ప్రస్తుత కార్యక్రమాలపై కేంద్ర మంత్రికి ఒక ప్రెజెంటేషన్ ఇచ్చారు.

సీబీఎస్ అనేది ఒక టెలికాం ఆధారిత ప్రజా హెచ్చరిక వ్యవస్థ. ఇది నిర్దిష్ట ప్రాంతంలోని మొబైల్ వరికరాలకు ఏకకాలంలో భౌగోళికంగా నిర్దేశిత హెచ్చరికలను పంపడానికి అధికారులకు వీలు కల్పిస్తుంది. సీఏపీ-ఆధారిత సాచెట్ ప్లాట్‌ఫామ్‌తో అనుసంధానమైన ఈ వ్యవస్థ హెచ్చరికలను వేగంగా ప్రామాణీకరించిన పద్ధతిలో చేరవేయడానికి ఉపయోగపడుతుంది. ఇది సంప్రదాయ ఎస్ఎం ఎస్-ఆధారిత వ్యవస్థల పరిమితులను అధిగమించి నిర్దిష్ట ప్రాంతాల్లోని ఎక్కువ మంది ప్రజలకు అత్యవసర సమాచారాన్ని వేగంగా సమర్థవంతంగా చేరవేసేలా చేస్తుంది.

ఈ ప్రారంభోత్సవంలో భాగంగా ఈ వ్యవస్థను ఇవాళ దేశవ్యాప్తంగా విజయవంతంగా పరీక్షించారు. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా మొబైల్ ఫోన్లకు ఒక ప్రత్యేకమైన అలర్ట్ టోన్‌తో కూడిన అత్యవసర హెచ్చరిక సందేశాలను ప్రసారం చేశారు. విపత్తులు, అత్యవసర పరిస్థితుల్లో హెచ్చరికలను సకాలంలో చేరవేసే విషయంలో ఈ ప్రదర్శన ఒక ప్రధాన ఘట్టంగా నిలుస్తుంది.

భారతదేశంలో విపత్తు నిర్వహణ రంగంలో చేసిన అమూల్యమైన కృషి, నిస్వార్థ సేవలను గుర్తిస్తూ వ్యక్తులతో పాటు సంస్థలకు ఇచ్చే 'సుభాష్ చంద్రబోస్ ఆపదా ప్రబంధన్ పురస్కార్'ను (ఎన్‌సీబీఏపీ) కూడా శ్రీ సింధియా ప్రదానం చేశారు. ఈ సందర్భంగా విపత్తు నిర్వహణపై మార్గదర్శకాలు, హ్యాండ్‌బుక్‌ను కూడా విడుదల చేశారు.

అత్యంత ఖచ్చితత్వంతో కూడిన భౌగోళిక లక్ష్యాల సామర్థ్యాలను సీబీఎస్ బలపరుస్తుంది. దీని ద్వారా నిర్దిష్ట సెల్ టవర్ లేదా సెల్ టవర్ల సమూహం స్థాయిలో హెచ్చరికలను ప్రసారం చేయొచ్చు. అదే సమయంలో పెద్ద భౌగోళిక ప్రాంతాల్లో కూడా దీనిని ఉపయోగించే సామర్థ్యం దీనికి ఉంది. ఈ సందేశాలు దాదాపు నిజ-సమయంలో డెలివరీ అవుతాయి. ఎలాంటి జాప్యం లేకుండా కేవలం సెకన్ల వ్యవధిలోనే వినియోగదారులకు చేరుకుంటాయి. అత్యంత విశ్వసనీయత కోసం రూపొందించిన ఈ వ్యవస్థ నెట్‌వర్క్ రద్దీ వల్ల ప్రభావితం కాదు. ఇది అత్యవసర లేదా క్లిష్టమైన పరిస్థితుల్లోనూ నిరంతరాయంగా సమాచారం ప్రసారం అయ్యేలా చూసుకుంటుంది. లక్షిత ప్రాంతంలో రోమింగ్‌లో ఉన్నవారితో సహా మొబైల్ వినియోగదారులందరూ దీని పరిధిలోకి రావటం ద్వారా ఇది సార్వత్రిక చేరువను అందిస్తుంది. అంతేకాకుండా ఈ హెచ్చరికలను ఆపేయటానికి వినియోగదారులకు వీలుండదు. ఈ హెచ్చరికలు అత్యంత ప్రాధాన్యత గల నోటిఫికేషన్‌లుగా అందుతాయి. ఇవి ప్రత్యేకమైన పెద్ద టోన్‌లతో కూడిన పాప్-అప్ సందేశాలుగా కనిపిస్తాయి. అలాగే సపోర్ట్ చేసే మొబైల్ ఫోన్లలో ఈ సందేశం బిగ్గరగా మాటల్లో వినిపిస్తుంది.

ఈ వ్యవస్థ ఆకస్మిక వరదలు, గ్యాస్ లీకేజీల వంటి విపత్తుల సమయంలో రక్షణ చర్యలకు తగిన సమయాన్ని అందించేలా దాదాపు ఎవ్వటికమ్మదు బహుభాషా హెచ్చరికలను అందిస్తుంది. 2జీ నుంచి 5జీ నెట్‌వర్క్‌ల వరకు సపోర్ట్ చేసే ఈ వ్యవస్థ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రయాణంలో ఉన్న జనాభాతో సహా అందరికీ విస్తృతంగా అందుబాటులోకి వస్తుంది. ప్రత్యక్ష, అధికారిక సమాచార ప్రసారాన్ని అందించడం ద్వారా ఇది విపత్తు నిర్వహణను బలోపేతం చేయటంతో పాటు వేగవంతమైన ప్రతిస్పందనను ప్రోత్సహిస్తుంది. ఇది భయాందోళనలను తగ్గించి ప్రజల విశ్వాసం, సహకారాన్ని పెంపొందిస్తుంది.

క్యాప్-ఆధారిత సాంకేతిక విధానం కింద సెల్ బ్రాడ్‌కాస్ట్ సొల్యూషన్‌కు సంబంధించిన అఖిల భారత స్థాయి పరీక్షలు విజయవంతంగా పూర్తయ్యాయి. అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో దీనికి సంబంధించిన శిక్షణ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వ్యవస్థ విపత్తుల సమయంలో ఎంతో సమర్థవంతమైందని నిరూపితమైంది. ఇది ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఉత్తరాఖండ్‌లలోని మిలియన్ల మంది ప్రజలకు సేవలు అందించింది. దీనిని ప్రస్తుతం చార్ ధామ్ యాత్ర కోసం కూడా ఉపయోగిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి 'అందరికీ ముందస్తు హెచ్చరికలు' అనే కార్యక్రమానికి అనుగుణంగా నీ-డాట్ దీనిని మారిషస్, కంబోడియా, ఎల్ సాల్వడార్, శ్రీలంక వంటి దేశాలలో అంతర్జాతీయంగా విజయవంతంగా ప్రదర్శించింది.

శ్రీ ప్రసూన్ జోషి నియామకం ప్రసార భారతికి కొత్త ఉత్తేజాన్ని, సృజనాత్మక స్వరాన్ని అందిస్తుంది: శ్రీ అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ, మే 4:సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ... ప్రముఖ గీత రచయిత, రచయిత, ప్రసార నైపుణ్య నిపుణుడు శ్రీ ప్రసూన్ జోషిని భారత ప్రభుత్వ ప్రజా సేవా ప్రసార సంస్థ - ప్రసార భారతి - అధ్యక్షుడిగా నియమించింది.

శ్రీ జోషి సాహిత్యం, వాణిజ్య ప్రకటనలు, చలనచిత్రం, ప్రజా ప్రసార రంగాలలో విస్తృతమైన సేవలందించిన విశిష్ట సృజనాత్మక నిపుణులు. తన ప్రభావవంతమైన రచనలు, లోతైన సాంస్కృతిక స్పృహతో సమకాలీన భారతీయ ప్రసార మాధ్యమ కథనాలను రూపొందించడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. ప్రశంసలు పొందిన సినీ గీతాలు, ప్రకటనల ప్రచారాలు, దేశవ్యాప్త వైవిధ్యభరిత ప్రేక్షకుల మనసు గెలుచుకున్న సామాజిక కథనాలు ఆయన ప్రతిభకు నిదర్శనాలు.

శ్రీ జోషి నియామకంపై కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ "ప్రసార భారతి బోర్డు చైర్మన్‌గా నియమితులైన శ్రీ ప్రసూన్ జోషికి నా హృదయ పూర్వక అభినందనలు. ప్రసూన్ జీ ప్రపంచవ్యాప్తంగా ప్రకటనలు, సాహిత్యం, కళలు, సినిమా రంగాలలో విశేష ఖ్యాతి పొందిన అరుదైన సృజనాత్మక వ్యక్తి. ఆయన హృదయం నిరంతరం భారతదేశం కోసమే పరితపిస్తుంది. ఆయన పదవీ కాలంలో మన మట్టి సువాసన ఉంటుంది; ఆయన దృష్టిలో మన సంస్కృతికి చెందిన శాశ్వత సారం ప్రతిబింబిస్తుంది. ఆయన నాయకత్వంలో ప్రసార భారతి కొత్త ఉత్తేజాన్ని, స్పష్టమైన లక్ష్యాన్ని, సరికొత్త సృజనాత్మక స్వరాన్ని సంతరించుకుంటుంది. ఆయన పదవీ కాలం చిరస్మరణీయంగా, అర్థవంతంగా సాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను" అని అన్నారు.

ఈ నియామకానికి ముందు, శ్రీ జోషి ఆగస్టు 2017 నుంచి ముంబైలోని కేంద్ర చలనచిత్ర సెన్సార్ బోర్డ్ అధ్యక్షుడిగా పనిచేశారు. అక్కడ చలనచిత్ర పరిశ్రమ వర్గాలను సమన్వయం చేసుకుంటూ సినిమాల అనుమతుల ప్రక్రియలను బలోపేతం చేయడంలో తోడ్పడ్డారు. ఆయన పదవీ కాలంలో సృజనాత్మకతకు, నియంత్రణ బాధ్యతలకు మధ్య సమతుల్యత కనిపించింది. గతంలో మెకాన్ వరల్డ్ గ్రూప్ ఇండియాకు సీఈఓగా, మెకాన్ వరల్డ్ గ్రూప్ ఆసియా పసిఫిక్ అధ్యక్షుడిగా కూడా సేవలు అందించారు. అలాగే 2016 నుంచి ఇందిరా గాంధీ నేషనల్ సెంటర్ ఫర్ ఆర్ట్స్ ట్రస్టీలలో ఒకరుగా కొనసాగుతున్నారు.

సృజనాత్మక రంగాలు, ప్రభుత్వ కమ్యూనికేషన్లలో తన అపార అనుభవంతో శ్రీ జోషి ప్రసార భారతి నాయకత్వానికి ఒక ప్రత్యేక దృక్పథాన్ని తీసుకువస్తారని భావిస్తున్నారు. ప్రజా ప్రసార రంగం వేగవంతమైన సాంకేతిక మార్పులు, మారుతున్న ప్రేక్షకుల అంచనాలకు అనుగుణంగా సాగుతున్న తరుణంలో ఆయన బాధ్యతలు చేపట్టడం విశేషం.

ప్రసార భారతి గురించి:

ప్రసార భారతి (భారత ప్రసార సంస్థ) చట్టం, 1990 కింద ఏర్పాటై, 1997 నుంచి కార్యకలాపాలు సాగిస్తున్న ఈ సంస్థ భారత చట్టబద్ధ స్వయంప్రతిపత్తి కలిగిన ప్రజా సేవా ప్రసార సంస్థగా కార్యకలాపాలు సాగిస్తోంది. దీనిలో రెండు ప్రధాన విభాగాలు ఉన్నాయి:

ఆకాశవాణి (ఆల్ ఇండియా రేడియో - ఏఐఆర్) ప్రపంచంలోని అతిపెద్ద రేడియో నెట్‌వర్క్‌లలో ఒకటి. ఇది పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని కోట్లాది మంది ప్రజలకు అనేక భాషలు, మాండలికాల్లో సమాచారాన్ని చేరవేస్తుంది.

దూరదర్శన్ (డీడీ) భారత జాతీయ టెలివిజన్ ప్రసార సంస్థ. ఇది వార్తలు, విద్య, వినోదం, సాంస్కృతిక అంశాలతో కూడిన విభిన్న కార్యక్రమాలను అందిస్తుంది.

ప్రజా ప్రసార స్ఫూర్తితో ఉచిత ఓటీటీ సేవలను బలోపేతం చేయడానికి ప్రసార భారతి 'వేవ్స్' ఓటీటీ వేదికను కూడా ప్రారంభించింది.

సమాచారాన్ని వ్యాప్తి చేయడంలో, జాతీయ సమగ్రతను పెంపొందించడంలో, సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడడంలో ప్రసార భారతి కీలక పాత్ర పోషిస్తోంది. దేశవ్యాప్తంగా విశ్వసనీయ ప్రజా ప్రసార సేవలు అందుబాటులో ఉండేలా ఇది కృషి చేస్తోంది. విస్తృతమైన భూభాగ (టెరెస్ట్రియల్), డిజిటల్ ప్రాతినిధ్యం కలిగిన ఈ సంస్థ డిజిటల్ వేదికలు, డీటీహెచ్ సేవలు, ఆర్కైవల్ కార్యక్రమాల ద్వారా తన పరిధిని నిరంతరం విస్తరిస్తోంది.

నల్లగొండ ఇరిగేషన్ ఈఈ సతీశ్ చంద్ర అనుమానాస్పద మృతి

నల్గొండ, మే 4:నల్లగొండ నీటి పారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ సతీశ్ చంద్ర అను మానాస్పదరీతిలో మృతిచెందారు. ఉదయ సముద్రం పరిధిలోని చందనపల్లి డి37 కాల్వలో పడి ఆయన మృతి చెందారు. సతీశ్ చంద్ర మృతికి ఖచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. కాల్వలో జారిపడ్డాడా లేక పని ఒత్తిడి, లేక వ్యక్తిగత కారణాలతో కాల్వలో దూకి ఆత్మహత్య చేసుకున్నారా అనేది తెలియాల్సి ఉంది. ఎప్పుడూ విధుల్లో చురుగ్గా ఉంటూ జిల్లా సాగునీటి సరఫరాను పర్య వేక్షించే అధికారి ఇలా ప్రాణాలు కోల్పోవడం తోటి ఉద్యోగులను కలిచివేసింది. పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టు మార్టం కోసం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

గాలివాన అనంతరం వేగంగా శుభ్రతా చర్యలు : మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర

నల్గొండ, మే 4:ఆదివారం సంభవించిన గాలివాన ప్రభావంతో నల్లగొండ నగరంలోని పలు ప్రాంతాల్లో చెట్ల కొమ్మలు విరిగి పడడం, ఫ్లెక్సీలు, బ్యానర్లు కూలిపోవడం, డ్రైన్లు మూసుకుపోవడం, చెత్తాచెదారం పేరుకుపోవడం వంటి సమస్యలు తలెత్తిన నేపథ్యంలో సమస్యలను వేగంగా పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ బచ్చలకూరి శరత్‌చంద్ర పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. ఆదివారం సాయంత్రం గాలివాన నేపథ్యంలో నగర పారిశుధ్య పరిస్థితిని సమీక్షించేందుకు మున్సిపల్ కమిషనర్ సోమవారం 36, 37వ డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వెంటనే శుభ్రత పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.

పర్యటనలో భాగంగా కమిషనర్ సంబంధిత డివిజన్లలో రోడ్ స్వీపింగ్, డ్రైన్లలో సిల్ట్ తొలగింపు, డోర్ టు డోర్ చెత్త సేకరణ కార్యక్రమాలను పరిశీలించారు. గాలివాన కారణంగా పడిపోయిన చెట్ల కొమ్మలు, ఫ్లెక్సీలు, బ్యానర్లను తక్షణమే తొలగించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రహదారులను శుభ్రపరచాలని ఆదేశించారు. అదేవిధంగా నగరంలోని నీరు నిల్వ అయ్యే (చిజీబివతీ ఒనీణణతినిణ) ప్రాంతాలను గుర్తించి వెంటనే క్లియర్ చేయాలని, డ్రైన్లలో పేరుకుపోయిన సిల్ట్‌ను పూర్తిగా తొలగించి, అన్ని డ్రైన్లు స్వేచ్ఛగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ అన్ని శానిటరీ జవాన్లకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే గల్ఫర్ (ఉబీశ్రీటవతీ) యంత్రాల సహాయంతో బ్లాక్ అయిన డ్రైన్లను క్లియర్ చేయాలని సూచించారు.

రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని నగరంలోని అన్ని ప్రధాన, ఉప డ్రైన్లను అత్యవసరంగా డిసిల్టింగ్ చేసి, నీరు నిల్వ కాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్‌వైజర్ గడ్డం శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నంద్యాల ప్రదీప్ రెడ్డి, శానిటరీ జవాన్లు, సంబంధిత వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జ్యువెలర్ షాప్ అటాక్.. క్షతగాత్రులకు కేటీఆర్ పరామర్శ

కరీంనగర్, మే 4:కరీంనగర్ జ్యోతినగర్‌లోని పీఎంజే జ్యువెల్లరీలో ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో ఐదుగురు దుండగుల ముఠా దోపిడీకి పాల్పడటం రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపిన విషయం తెలిసిందే. దుండగుల ముఠా దోపిడీ చేసే క్రమంలో ప్రతిఘటించిన సిబ్బందిపై కాల్పులకు తెగబడి.. భారీ మొత్తంలో నగలను దోచుకెళ్లింది. ఈ ఘటనలో గాయపడ్డ వారు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

కాగా పీఎంజే జ్యువెల్లరీలో దొంగల దాడిలో గాయపడి చికిత్స పొందుతున్న క్షతగాత్రులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పరామర్శించారు. దాడికి సంబంధించిన విషయాలు అడిగిన తెలుసుకున్న కేటీఆర్.. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలందించాలని సూచించారు. కేటీఆర్ వెంట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, గంగుల కమలాకర్, బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డితోపాటు పలువురు నేతలు హాజరయ్యారు.

కలెక్టరేట్ ఎదుట పురుగుల మందు తాగి రైతు ఆత్మహత్యా యత్నం

మహబూబ్‌నగర్, మే 4:జిల్లా కలెక్టరేట్ ఎదుట ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. తన పేరిట రావాల్సిన 31 గుంటల భూమి కోసం అధికారుల చుట్టూ తిరిగినా పరిష్కారం కాకపోవడంతో ప్రతి సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రజావాణి ఎదుట దామరగిద్ద మండలం క్యాతన్ పల్లి గ్రామానికి చెందిన నడిమింటి కనకప్ప అనే రైతు పురుగుల మందు తాగాడు.

గమనించిన సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తమై అతని చేతిలోని పురుగుల మందు డబ్బాను లాక్కొని రైతును హుటాహుటిన జిల్లా ఆసుపత్రికి తరలించారు. రైతు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. తనకు చెందిన 31 గుంటల భూమి తన అన్న పెద్ద కనకప్ప భార్య హను మమ్మ కబ్జాలో ఉందని, ఈ విషయంపై గ్రామ స్థాయిలో పలుమార్లు పంచాయతీలు జరిగినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని బాధితుడు పేర్కొన్నాడు. గత 40 ఏళ్లుగా భూమి తమ అధీనంలోనే ఉందని, కేవలం బెదిరించడానికి ఆత్మ హత్యా యత్నం చేశారని పెద్ద కనకప్ప కుటుంబీకులు ఆరోపించారు.

మట్టి నమూనా పరీక్ష ఆధారంగా ఎరువులు వేసుకోవాలి

-ఆత్మకూర్.ఎస్ ఏఓ దివ్య

నల్గొండ, మే 4:మట్టి నమూనా పరీక్ష ఫలితాల ఆధారంగా రైతులు తమ పంటలకు ఎరువులు వేసుకోవాలని ఆత్మకూర్.ఎస్ ఏఓ దివ్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రణాళికలో భాగంగా సోమవారం "రైతు వారోత్సవం కార్యక్రమం"ను నూర్యాపేట జిల్లా ఆత్మకూరు.ఎస్ మండలం పాతర్లపహాడ్ రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దివ్య మాట్లాడారు. నేల ఆరోగ్య పరిరక్షణ రైతులందరూ చేయించుకోవాలన్నారు. అదే విధంగా రైతులు ప్రకృతి వ్యవసాయం చేసుకోవాలని సూచించారు. సమగ్ర వ్యవసాయ విధానాలు పాటించి అధిక దిగుబడులు పొంది అధిక లాభాలు సాధించాలన్నారు.

అదేవిధంగా సమతుల్య ఎరువుల యాజమాన్య పద్ధతులు, మట్టి నమూనా సేకరణ ఫలితాల వివరాలను రైతులకు వివరించారు. మట్టి నమూనా ఎలా చేయాలో తదితర అంశాలపై రైతులకు శాస్త్రీయ పద్ధతుల్లో అవగాహన అవగాహన కల్పించారు. అనంతరం మట్టి నమూనా పరీక్ష ఫలితాలు రైతులకు అందజేశారు. అదే అదేవిధంగా ఏపూర్, ఆత్మకూరు, నెమ్మికల్, తుమ్మల పెన్‌పహాడ్ రైతు వేదికల్లో నిర్వహించిన కార్యక్రమానికి ఏఈఓలు, గ్రామ సర్పంచులు, రైతులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పాతర్లపహాడ్ గ్రామ సర్పంచ్ అరెంపుల ఉపేంద్ర, ఏఈఓ పవన్, శివమూర్తి, శివకుమార్, బాలాజీ పాల్గొన్నారు.

హైదరాబాద్‌లోని 'ఎన్ఐఆర్‌డీ-పీఆర్' ప్రాంగణంలో 'స్వయంసమృద్ధ పంచాయతీ కార్యక్రమం'పై అవగాహన సదస్సు

న్యూఢిల్లీ, మే 4:హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీ రాజ్ (ఎన్ఐ ఆర్‌డీ-పీఆర్) ప్రాంగణంలో 2026 మే 2న 'స్వయంసమృద్ధ పంచాయతీ కార్యక్రమం'పై అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ సహకారంతో కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖ నిర్వహించిన ఈ సదస్సులో పలువురు ఉన్నతాధికారులు, ఆర్థిక సంస్థల ప్రతినిధులు సహా రాష్ట్రం నలుమూలల నుంచి 400 మందికిపైగా ప్రతినిధులు పాల్గొన్నారు. వీరిలో స్వీయ వనరుల ద్వారా ఆదాయం సమకూర్చుకోవడంలో విశేష ప్రతిభ కనబరిచిన 70 మంది పంచాయతీ సర్పంచులు కూడా ఉన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్ ప్రధానోపన్యాసం చేశారు. 'స్వయంసమృద్ధ భారత్, వికసిత భారత్' వంటి దీర్ఘకాలిక లక్ష్యాల సాధన దిశగా 'స్వయంసమృద్ధ పంచాయతీ'ల పాత్రను, ప్రాధాన్యాన్ని ఆయన వివరించారు. క్షేత్రస్థాయి పరిపాలనకుగల పరిణామాత్మక శక్తిని ప్రస్ఫుటం చేస్తూ- స్వావలంబన, సాధికార తగల పంచాయతీల తోడ్పాటుతో ఈ దార్శనికతను సాకారం చేసుకోవచ్చునని పేర్కొన్నారు. జాతీయ రూపాంతరీకరణలో పంచాయతీలే కీలక ఉపకరణాలని, పౌరులలో చైతన్యం రగిలించడంలో అవి ఎంతగానో తోడ్పడగలవని అన్నారు. అలాగే, స్వావలంబిత సమాజాల రూపకల్పన, సుసంఘటిత సామూహిక కృషికి సారథ్యం వహించగల సామర్థ్యం వాటికున్నాయని ఆయన ఉద్ఘాటించారు.

పంచాయతీల నాయకులు తమ పరిధిలో అర్థవంతమైన, శాశ్వత ప్రభావ సృష్టి దిశగా విసూత్న ఆలోచనలతో నిర్ణయాత్మకంగా వ్యవహరించాలని కోరారు. ఒక వ్యక్తి వారసత్వమే అతని వాస్తవిక నాయకత్వ పటిమను నిర్వచిస్తుందని పేర్కొన్నారు. వృద్ధి, ప్రగతి సంబంధిత కొత్త అవకాశాలను అందిపుచ్చుకోవడంలో విస్పష్ట దృక్పథానికిగల ప్రాముఖ్యాన్ని స్పష్టం చేశారు. దేశాన్ని 2047 నాటికి వికసిత భారత్‌గా తీర్చిదిద్దగల సాధికార, పునరుత్థాన, స్వయం సమృద్ధ పంచాయతీలకు రూపమివ్వాల్సిన ఆవశ్యకతను ఆయన పునరుద్ఘాటించారు. ఈ మేరకు మార్పు దిశగా తమనుతాము వైతాళికులుగా భావించుకుంటూ ముందడుగు వేయాలని వారిని ప్రోత్సహించారు.

అనంతరం తెలంగాణ ప్రభుత్వ పంచాయతీ రాజ్- గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.దానకిషోర్ మాట్లాడారు. ఆర్థికంగా సాధికారత సాధించిన పంచాయతీల ద్వారానే భారత స్వావలంబన ప్రస్థానం వేగం పుంజుకోగలదని చెప్పారు. స్వీయ వనరుల ద్వారా ఆదాయం పెంచుకుంటూ, గ్రాంట్లపై పరాధీనతను తగ్గించుకోవాలని సూచించారు. అదే సమయంలో తమకందే ప్రభుత్వ నిధులను సమర్థంగా సద్వినియోగం చేసుకోవాలని ఉద్ఘాటించారు. తెలంగాణ రాష్ట్రం గణనీయ ప్రగతి సాధించినప్పటికీ వినూత్న ఆవిష్కరణలు, వ్యూహాత్మక ప్రణాళిక, ఉత్తమ విధానాలను అనుసరించి చాలని పిలుపునిచ్చారు. స్థానిక యాజమాన్యం, జవాబుదారీతనం, క్రియాశీల సామాజిక భాగస్వామ్యంతోనే సమర్థ పాలన ప్రారంభమవుతుందని స్పష్టం చేశారు. అత్యుత్తమ పనితీరు కనబరిచే పంచాయతీల అనుభవం నుంచి నేర్చుకుంటూ, విజయవంతమైన నమూనాలను అనుకరించాలని సర్పంచులకు సూచించారు.

పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీమతి ముక్తా శేఖర్, తెలంగాణ పంచాయతీ రాజ్ కమిషనర్ శ్రీమతి డి.దివ్య, హైదరాబాద్ హర్డ్‌కో లిమిటెడ్ ప్రాంతీయాధిపతి శ్రీ పి.సుభాన్ రెడ్డి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ డివ్యూటీ కమిషనర్, 'స్వయంసమృద్ధ పంచాయతీల కార్యక్రమం' నోడల్ అధికారి శ్రీ పి.జె.వెస్లీ మాట్లాడుతూ- ప్రభుత్వరంగ సంస్థలను బలోపేతం చేయాల్సిన ఆవశ్యకతను వివరించారు. సమర్థ స్థానిక పరిపాలనలో భాగంగా వినూత్న, సుస్థిర విధానాలను అనుసరించాల్సిందిగా పంచాయతీ ప్రతినిధులను కోరారు.

నాబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ గోవర్ధన్ సింగ్ రావత్ ప్రసంగిస్తూ- జాతీయ పురోగమనంలో అనివార్య భాగస్వాములుగా గ్రామీణ సమాజాలను వికసిత్ భారత్ దృక్కోణం పరిగణిస్తున్నదని స్పష్టం చేశారు. ఈ క్రమంలో పంచాయతీ రాజ్, గ్రామీణ స్థానిక సంస్థల ద్వారా పంచాయతీ రాజ్ మంత్రిత్వశాఖ నిరంతర కృషిని ఆయన ప్రశంసించారు. ఆర్థిక వృద్ధి, స్వావలంబన దిశగా పంచాయతీలను బలమైన చోదకశక్తులుగా రూపుదిద్దడానికి సమన్వయ సహిత సంస్థాగత కృషి అవసరమని ఆయన పిలుపునిచ్చారు.

స్వయంసమృద్ధ పంచాయత్ పోర్టల్ గురించి పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ సాంకేతిక బృందం ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించింది. ఇందులో భాగంగా అప్లికేషన్ వర్క్‌ఫ్లో, డాష్‌బోర్డ్‌ల పూర్తి వివరాలను తెలుపుతూ, డిజిటల్ ఉపకరణాల సమర్థ వినియోగంపై కార్యక్రమంలో పాల్గొన్నవారికి ఆచరణాత్మక అవగాహన కల్పించింది.

ఈ అవగాహన సదస్సులో భాగంగా పరస్పర అవగాహన కల్పించే విధంగా ప్రశ్నోత్తరాల కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ పంచాయతీ రాజ్ శాఖ ఉన్నతాధికారుల సమక్షంలో ఆ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్ ఈ సందర్భంగా ప్రతినిధులందరితో ఇష్టాగోష్ఠిగా సంభాషించారు. వివిధ అంశాలపై సందేహ నివృత్తితోపాటు ప్రతిపాదనలపై చర్చ, నిర్మాణాత్మక సంభాషణ, విజ్ఞాన ఆదానప్రదానం దిశగా ఈ సదస్సు ఒక వేదికగా మారింది.

దేశవ్యాప్తంగా స్వయంసమృద్ధ, చైతన్యపూరిత, ఆర్థిక సాధికారతగల పంచాయతీలను రూపుదిద్దడంపై చర్చ, విజ్ఞాన భాగస్వామ్యం, సామర్థ్య వికాసం దిశగా ఈ సదస్సు ఉపయోగపడింది.

స్వయంసమృద్ధ పంచాయతీ కార్యక్రమం

దేశవ్యాప్తంగా అర్హతగల పంచాయతీలు, సమితులకు సొంత ఆదాయ వనరుల బలోపేతం సహా ఆర్థికంగా లాభదాయకమైనవే కాకుండా బ్యాంకు రుణాలు పొందగల ప్రాజెక్టుల రూపకల్పన-అమలులో మద్దతివ్వడమే 'స్వయంసమృద్ధ పంచాయతీ కార్యక్రమం' లక్ష్యం. ఈ మేరకు జాతీయ స్థాయిలో పారదర్శక పోటీ ప్రక్రియ ద్వారా ఎంపికైన పంచాయతీల ప్రతిపాదనల అమలులో ప్రాజెక్టు రూపకల్పన నుంచి ఆర్థిక వ్యవహారాల ముగింపు దాకా ప్రత్యేక సాంకేతిక సహాయం లభిస్తుంది. ఇందులో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాలు, కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలతో అనుసంధానం వంటివి అంతర్భాగంగా ఉంటాయి. సామాజిక భాగస్వామ్యం విషయంలో గ్రామసభ ఆమోదం తప్పనిసరి. పంచాయతీల స్థాయిలోని ఆలోచనలు ఆలంబనగా, అనుమతి పొందిన ప్రతిపాదనలు సాంకేతిక సహాయంతో ఆచరణీయ ప్రాజెక్టులు కాగలవు. స్వావలంబన, ఆర్థిక ఆత్మవిశ్వాసం గల నవ తరం పంచాయతీలకు రూపమివ్వడం లక్ష్యంగా ఈ కార్యక్రమం (ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమకూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించడం జరిగిందని, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ 7న కోదాడకు మాజీ మంత్రి హరీష్ రావు రాక

నల్గొండ, మే 4: కోదాడలో ఈ నెల 7న గునుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహించనున్న బీఆర్ఎస్ శ్రేణుల నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి శాసనసభాపక్ష ఉప నేత, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ మేరకు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ సోమవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఉదయం నియోజకవర్గంలోని మునగాల మండలం తిమ్మారెడ్డిగూడెంలో నూతనంగా నిర్మించిన శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఆ తర్వాత పలు ఐకెపి సెంటర్లను పరిశీలించి రైతుల సమస్యలను తెలుసుకోనున్నారు. అనంతరం కోదాడలో నిర్వహించనున్న సమావేశానికి హాజరై దిశా నిర్దేశం చేయనున్నట్లు బొల్లం మల్లయ్య యాదవ్ వెల్లడించారు. కావున ఈ సమావేశానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు

-రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

అమరావతి, మే 4: నియోజకవర్గ పరిధిలోని కౌకుంట్ల గ్రామంలోని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేసిందన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు తక్షణ చర్యలు తీసుకుంటున్నామని, సమస్యల పరిష్కారమే లక్ష్యంగా తమకూటమి ప్రభుత్వం పని చేస్తోందన్నారు. తమ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ఇందులో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నలుమూలల నుంచి వచ్చిన బాధితులు, నాయకులు, ప్రజలు సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించడం జరిగిందని, ఎలాంటి ఆలస్యం కాకుండా ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బందరు రూరల్ లో వికసించిన విద్యా కుసుమం..

మచిలీపట్నం, మే 4: : మచిలీపట్నం రూరల్ చిన్నాపురం గ్రామంలో నిరక్షరాస్య రైతు కుటుంబంలో కుటుంబంలో పుట్టి పదవ తరగతిలో 600 కు గాను 591 మార్కులు సాధించిన విద్యార్థిని అక్షయను లంకిశెట్టి ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు సోమవారం ఘనంగా సన్మానించారు. సోమవారం జగన్నాధపురం లంకిశెట్టి కార్యాలయంలో సన్మాన కార్యక్రమం జరిగింది. విజేతకు నూతన దుస్తులు అందజేశారు.పదవ తరగతి 10 వ తరగతి పరీక్షలలో 591/600 మార్కులు సాధించిన చిన్నాపురం కి చెందిన నూకల పున్నారావు , నిర్మల కుమార్తె నూకల అక్షయ లక్ష్మి ని సన్మానించిన న్యాయవాది లంకిశెట్టి బాలాజీ ఫ్రెండ్స్ సర్కిల్. ప్రతిభకు పేదరికం అడ్డు కాదని గ్రామీణ ప్రాంతంలో పెట్టిన అత్యధిక మార్కులు సాధించి తల్లిదండ్రుల ఆశయానికి కృషి చేసిన అక్షయ అభినందనలు అని న్యాయవాది లంకి శెట్టి బాలాజీ అన్నారు.

గుజరాత్‌లో దేశంలోని తొలి మల్టీ-లేన్ ఫ్రీ ఫ్లో టోలింగ్ వ్యవస్థను విజయవంతంగా ప్రారంభించిన ఎన్‌హెచ్ఏఐ

న్యూ ఢిల్లీ, మే 4:దేశంలో ఎలక్ట్రానిక్ టోల్ వసూలు వ్యవస్థను మార్చివేసే దిశగా ఒక పెద్ద అడుగు వేస్తూ, భారత జాతీయ రహదారుల సంస్థ (ఎన్హెచ్ఏఐ) గుజరాత్ లోని ఎన్-హెచ్ 48 సూరత్-భరూచ్ విభాగంలో గల చోరాసి టోల్ ప్లాజా వద్ద మల్టీ-లేన్ ఫ్రీ ఫ్లో ఆధారిత టోలింగ్ (ఎంఎల్ఎఫ్ఎఫ్) విధానాన్ని విజయవంతంగా ప్రారంభించింది. ఈ విధానం అమలు చేసిన మొదటి రోజే సుమారు 41,500 వాహనాలు ఈ టోల్ కేంద్రాన్ని దాటాయి.

ఎంఎల్ఎఫ్ఎఫ్ విధానం ఎటువంటి అడ్డంకులు లేని టోలింగ్ ప్రక్రియను పరిచయం చేస్తోంది. దీనివల్ల మానవ ప్రమేయం చాలా తక్కువగా ఉంటుంది. వాహనాలు ఎక్కడా ఆగకుండా టోల్ కేంద్రాలను దాటి వెళ్లవచ్చు, ఫలితంగా ట్రాఫిక్ సాఫీగా సాగుతుంది. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ గుర్తింపు, ఫాస్టాగ్ ఆధారిత ఎలక్ట్రానిక్ టోల్ సేకరణ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఈ వ్యవస్థ స్వయం చాలిత, స్పర్శ రహిత టోలింగ్ కార్యకలాపాలను నిర్వహిస్తుంది. నేషనల్ హైవే వినియోగదారుల ప్రయాణ అనుభవంలో ఎంఎల్ఎన్ఎఫ్ ఒక విప్లవాత్మక మార్పును సూచిస్తుంది. ఇది సామర్థ్యాన్ని, సౌకర్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది. ఇది జాతీయ రహదారులపై ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గించడమే కాకుండా, ప్రయాణ సమయాన్ని ఆదా చేస్తుంది, ఇంధన సామర్థ్యాన్ని పెంచుతుంది. వాహనాల నుంచి వెలువడే ఉద్గారాలను తగ్గిస్తుంది.

మెరుగైన అనుభవం కోసం, జాతీయ రహదారి వినియోగదారులు తమ ఫాస్టాగ్ ఖాతాలలో తగినంత నగదు బ్యాలెన్స్ ఉంచుకోవాలని ఎన్హెచ్ఏఐ కోరింది. ఫాస్టాగ్ ఖాతాలో నిల్వ లేకపోవడం, చెల్లని లేదా పని చేయని ఫాస్టాగ్ వంటి సందర్భాల్లో, వినియోగదారు రుసుము చెల్లించకపోతే వారికి ఎలక్ట్రానిక్ నోటీసు జారీ చేస్తారు. అటువంటి వినియోగదారులు ఇ-నోటీసు వచ్చిన 72 గంటలలోపు సాధారణ రుసుమును చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ 72 గంటల తర్వాత కూడా చెల్లించని పక్షంలో, ఆ వాహన శ్రేణికి నిర్ణయించిన సాధారణ రేటు కంటే రెండు రెట్లు ఎక్కువ రుసుము వసూలు చేస్తారు. వినియోగదారులు ఈ-నోటీసు జారీ చేసిన 72 గంటలలోపు తమ ఫిర్యాదులను కూడా నమోదు చేసుకోవచ్చు. ఈ-నోటీసులకు సంబంధించిన బకాయిలు చెల్లించకపోతే, ఫాస్టాగ్‌ను బ్లాక్‌లిస్ట్ చేయడం, వాహన్ ప్లాట్‌ఫారమ్ ద్వారా లభించే ఇతర వాహన సంబంధిత సేవలను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకుంటారు.

ఎంఎల్ఎఫ్ఎఫ్ వల్ల టోల్ ప్లాజాల ఏర్పాటుకు అయ్యే నిర్వహణ ఖర్చులు తగ్గడమే కాకుండా, పారదర్శకత పెరిగి టోల్ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయి. జాతీయ రహదారుల వ్యవస్థ అంతటా మరింత పటిష్టమైన, సమర్థవంతమైన, తక్కువ ఖర్చుతో కూడిన టోలింగ్ వ్యవస్థను అభివృద్ధి చేయడంలో కూడా ఎంఎల్ఎఫ్ఎఫ్ తోడ్పడుతుంది.

ప్రకృతి వ్యవసాయ విధానంలో కలెక్టర్ కార్యాలయంలో న్యూట్రి గార్డెన్‌కు శ్రీకారం

అమరావతి, మే 4: పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఈ రోజు ఉదయం జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా, ఐఏఎస్ న్యూట్రి గార్డెన్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎంపిక చేసిన స్థలంలో పెల్లెటైజేషన్ చేసిన పీఎండీఎస్ కింద సుమారు 30 రకాల విత్తనాలను విత్తారు. సోమవారం ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, పీహెచ్‌సీలు తదితర ప్రదేశాల్లో ఖాళీ స్థలాలు ఉన్నచోట ప్రకృతి వ్యవసాయ విధానంలో న్యూట్రి గార్డెన్లు ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ విధానాన్ని అమలు చేయడం ద్వారా రసాయన ఎరువులు, పురుగు మందులు లేని ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను స్వయంగా పండించుకోవచ్చని తెలిపారు. "హెల్తీ ఫుడ్ - హెల్తీ లైఫ్" భావనను ప్రస్తావిస్తూ ప్రజలు ప్రకృతి ఆధారిత ఆహారాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు.

పీఎండీఎస్ ప్రక్రియలో భాగంగా సుమారు 30 రకాల పంటల విత్తనాలను ఎంపిక చేసి, బీజామృతంతో శుద్ధి చేసి, బంకమట్టి, ఘన జీవామృతం, బూడిదతో కోటింగ్ చేసి విత్తన గుళికలు తయారు చేశారు.

ఈ విత్తన గుళికలను భూమిలో సమాన దూరంతో విత్తి, తక్కువ నీటి వినియోగంతో పంటల పెరుగుదలకు అనుకూల పరిస్థితులు కల్పించారు. అలాగే ఈ విధానం ప్రయోజనాలు, అమలు విధానం పై అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ప్రకృతి వ్యవసాయం) కె. అమల కుమారి మాట్లాడుతూ, పీఎండీఎస్ విధానం ద్వారా తొలకరి వర్షాలకు ముందుగానే విత్తనాలు విత్తడం వల్ల భూమిలో తేమ నిల్వ ఉండి, నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు సంవత్సరం పొడవునా పంటల లభ్యత సాధ్యమవుతుందని తెలిపారు.

30-40 రోజుల తరువాత పీఎండీఎస్ పంటను పశువుల మేతగా వినియోగించి, మిగిలిన అవశేషాలను భూమిలో కలిపి కుళ్లబెట్టడం ద్వారా నేల సారాన్ని పెంచి, తదుపరి న్యూట్రి గార్డెన్‌కు అనుకూలమైన బెడ్లు సిద్ధం చేసుకోవచ్చని వివరించారు. ఎల్‌నినో ప్రభావాన్ని తట్టుకునేందుకు విత్తన గుళికల తయారీ ముఖ్యమని పేర్కొన్నారు.

అదేవిధంగా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ మార్కెటింగ్ స్టాల్‌కు ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. పోషకాహార, ప్రకృతి ఆధారిత ఆహార ఉత్పత్తులపై ప్రజలు అధిక ఆసక్తి కనబరిచారు.

ఈ ప్రదేశంలో భవిష్యత్తులో న్యూట్రి గార్డెన్, సూర్యమండలం నమూనాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాధవి, జిల్లా వ్యవసాయ అధికారి ఎం. జగ్గారావు, పీడీ డిఆర్డిఏ ఝాన్సీ, డీపీఓ నాగేశ్వర్ నాయక్, ఇతర జిల్లా స్థాయి అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

పెనుగంచిప్రోలు, ఆంధ్రప్రభ : మండల పరిధిలో ని గుమ్మడిదుర్రు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలోఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అర్హులైన లబ్ధిదారులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ ఆస్తి అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధ హక్కు అని పేర్కొన్నారు.

గత ప్రభుత్వ కాలంలో వ్యక్తిగత ఫోటోలతో ముద్రించిన పాసుపుస్తకాలు ఇవ్వడం వల్ల అనేక సాంకేతిక, న్యాయ సంబంధిత సమస్యలు తలెత్తాయని, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు.ప్రత్యేకంగా మాజీ ముఖ్యమంత్రి వైఎన్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో ముద్రించిన పుస్తకాల విషయంలో ప్రజల్లో గందరగోళం ఏర్పడిందని, భూమి రికార్డుల విషయంలో స్పష్టత లోపించిందని విమర్శించారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారిక రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలను అందజేస్తూ, భూ యజమానులకు న్యాయ పరిరక్షణ కల్పిస్తోందని తెలిపారు.

రాజముద్ర ఉన్న పాసుపుస్తకాలు ప్రభుత్వ అధికారిక ధృవీకరణకు ప్రతీకగా నిలిచి, భవిష్యత్తులో ఎలాంటి వివాదాలకు తావులేకుండా చేస్తాయని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు ఎమ్మార్వో శాంతి లక్ష్మి , పోలంపల్లి మునీరు ప్రాజెక్టు చైర్మన్ పొన్నం బాలాజీ, పొందూరి నాగేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు యార్లగడ్డ విశ్వనాథం, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కంచేటి రాంబాబు రైతులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ దృష్టిని నిర్మించిన గెలాక్స్‌ఐ యువ శాస్త్రవేత్తలకు,ఇంజినీర్లకు కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా అభినందనలు

న్యూఢిల్లీ, మే 4:మిషన్ దృష్టిని నిర్మించిన గెలాక్స్‌ఐ యువ శాస్త్రవేత్తలను, ఇంజినీర్లను కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా అభినందించారు. ఆప్టికల్ కెమెరాలను, ఎలాంటి వాతావరణంలోనైనా పనిచేసే రాడార్‌ను మిళితం చేసిన ప్రపంచంలోనే మొట్టమొదటి ఆప్టోసార్ ఇది.

"మిషన్ దృష్టిని నిర్మించిన గెలాక్స్‌ఐ యువ శాస్త్రవేత్తలకు, ఇంజినీర్లకు అభినందనలు. ఆప్టికల్ కెమెరాలను, ఎలాంటి వాతావరణంలోనైనా పనిచేసే రాడార్‌ను మిళితం చేసిన ప్రపంచంలోనే మొట్టమొదటి ఆప్టోసార్ ఇది.

భారతదేశంలో చేపట్టిన అతిపెద్ద ప్రైవేటు ఉపగ్రహ ప్రయోగం మనం భూమిని పరిశీలించే విధానాన్ని మార్చేస్తుంది. ప్రపంచ యవనికపై మన దేశ యువత ప్రతిభను ప్రదర్శిస్తోంది. అదేవిధంగా, అంతరిక్ష శక్తిగా భారతదేశాన్ని నిలబెట్టాలన్న మోదీ లక్ష్యాన్ని సాకారం చేస్తోంది. భవిష్యత్తులో మీరు చేపట్టబోయే కార్యక్రమాలన్నింటికీ నా శుభాకాంక్షలు" అని సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్'లో కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా పేర్కొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని.. మొక్కజొన్న రైతుల రాస్తారోకో

నల్గొండ, మే 4: కేసముద్రం మండలం తాళ్లపసపల్లి గ్రామం లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మార్తినేని పాపారావు, రైతు సంఘం మండల అధ్యక్షుడు నీరుటిజలంధర్ రైతుల సమస్యలు తెలుసుకుని రైతులతో కలిసి రోడ్డుపై బైఠాయించి ఆందోళన నిర్వహించడం జరిగింది. తాళ్లపూసపెళ్ళిలో 15 రోజుల క్రితం మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభించారని , మొక్కజొన్నలు నింపడానికి 10వేల బస్తాలు ప్రభుత్వం పంపిణీ చేసిందని, వాటిని మాత్రమే కాంటాలు పెట్టినారు. ఆరు లారీల్లో 6300 బస్తాలు తరలించారు. సోమవారం లారీల్లో 2000 బస్తాలు తరలిస్తారని ఇక్కడ నిర్వాహకులు చెప్పారని, 20 రోజుల క్రితం మొక్కజొన్నలు తీసుకువచ్చి రాశులు పోసామని కాళీ బస్తాలుఇవ్వలేదు, మిరే కొనుక్కోచుకోమంటే తెచ్చుకుందామని అయినా బస్తాల్లో నింపట్లేదని అడుగుతే ఆన్లైన్ అయితే నింపుతం అంటున్నారని పేర్కొన్నారు. 15 రోజుల్లో నుండి ఇక్కడ కావాలి పడుకో లేక ఇబ్బంది పడుతున్నామని రైతులు తమ ఆవేదన తెలియజేశారని, నిన్న గాలి దుమారం అకాల వర్షానికి ఇబ్బంది పడ్డామని త్వరగా బస్తాలు అందించి కంటాలు పెట్టించి లారీలు తీసుకొచ్చి తరలించాలని రైతులు వారి ఆవేదన తెలియజేయడం జరిగింది. రైతులకు మద్దతుగా కొనుగోలు కేంద్రం ఎదురుగా ఉన్న కేసముద్రం మహబూబాద్ రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేయడం జరిగింది.

కొనుగోలు కేంద్రంలో 30 వేల బస్తాలు పెట్టి తరలించాల్సింది, ఈ కొనుగోలు కేంద్రం పరిధిలోని గ్రామాల్లో ఇంకా రైతుల కళ్ళల్లో మొక్కజొన్నలు ఉన్నాయని త్వరగా తరలించాలని రాస్తారోకో చేయడం జరిగింది . కలెక్టర్ ని కలిసి మొక్కజొన్న,వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలకొనే ఉన్న సమస్యలు పరిష్కరించాలని విన్నవిస్తామన్నారు .

ఈ కార్యక్రమంలో మాదా శ్రీనివాస్, కాలేరు రామ్మూర్తి, మేకల మురళి, బానోత్ కిషన్, కాలేరు వెంకటమ్మ ,భాదవత్ రమేష్, రాములు నాయక్, మోక్ష వెంకటేష్, సారయ్య, వెంకన్న,నర్సయ్య, పీరియా రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలో ప్రజావాణి నిర్వహణ: జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

సంగారెడ్డి, మే 05 (నేటి నిజం ప్రతినిధి) జిల్లాలో నేటి నుండి ప్రతి సోమవారం డివిజన్ స్థాయిలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. ఆయా డివిజన్ పరిధిలోని ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజా వాణి కార్యక్రమాన్ని సద్వినియో గం చేసుకుని తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. వివిధ సమస్యలతో వచ్చిన ప్రజలను ఆయా వివరాలు అడిగి తెలుసుకుని, పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి కలెక్టరేట్‌లో జిల్లా స్థాయి ప్రజావాణితో పాటు ఆందోల్, సంగారెడ్డి డివిజన్లకు సంబంధించిన ప్రజా వాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నారాయణఖేడ్, జహీరాబాద్ డివిజన్ కేంద్రాలలోని నబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కార్యాలయాలలో ప్రతి సోమవారం డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుపుతుందని తెలిపారు.

డివిజన్ పరిధిలోని ఆయా మండలాల ప్రజలు తమ డివిజన్ కేంద్రంలో నిర్వహించే ప్రజావాణికి హాజరై తమ సమస్యలను పరిష్కారం చేసుకోవాలని సూచించారు. అలాగే, డివిజనల్ స్థాయి అధికారులందరూ తమ తమ డివిజన్లలో తప్పనిసరిగా ప్రజావాణి కార్యక్రమానికి హాజరై, అందిన ఫిర్యాదులను సకాలంలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.

ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను సంబంధిత పోర్టల్‌లో అప్లోడ్ చేసిన తర్వాత 30 రోజులలోపు పరిష్కరించాలని, ఏవైనా కారణాల వల్ల ఆలస్యం అయితే వాటిని స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించి ఎలాంటి జాప్యం చేయకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలో డివిజన్ వారిగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై మొత్తం(134) ఫిర్యాదులు అందాయని, అందులో కలెక్టరేట్ కు 57 ఫిర్యాదులు , సంగారెడ్డి డివిజన్ కు 29, ఆందోల్ కు 02, నారాయణఖేడ్ కు 24, జహీరాబాద్ ప్రజావాణికి 22 ఫిర్యాదులు అందినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు, జిల్లా అధికారులు, సంగారెడ్డి, ఆందోల్ డివిజన్ అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : మెతుకు ఆనంద్

వికారాబాద్, మే 4 : సమగ్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ మెతుకు ఆనంద్ తెలిపారు. సోమవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆనంద్ నివాసంలో బంట్వారం మండలం బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మొదలు పెట్టనున్న సమగ్ర సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేయ్యాలని మండల నాయకులను కోరారు.

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా ఓటరు తమ వివరాలను సరిచూసుకుని, ఏవైనా తప్పులు ఉంటే వెంటనే సవరించుకోవడానికి తగిన సలహాలు, సహాయం అందించాలన్నారు. ఓటు మిస్సయినైట్లెతే నమోదు చేయించాలని తెలిపారు. ఓటర్ల జాబితాలో దొంగ ఓట్లు నమోదు కాకుండా చూడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్తంగా 2026 ఏప్రిల్ నుంచి మొత్తం 11,082 టన్నుల ఆటో 'ఎల్‌పీజీ'ని ప్రభుత్వ రంగ 'ఓఎంసీ'ల విక్రయం

న్యూఢిల్లీ, మే 4:వశ్చి మాసియాలో మారుతున్న పరిణామాల దృష్ట్యా సమన్వయ, ప్రతిస్పందనాత్మక చర్యల ద్వారా కీలక రంగాల సంసిద్ధత, పరిస్థితుల నిర్వహణను స్థిరంగా కొనసాగిస్తోంది. ఈ మేరకు ఇంధన సరఫరా, సముద్ర కార్యకలాపాలు, ఆ ప్రాంతంలోగల ప్రవాస భారతీయులకు మద్దతు తదితర అంశాల్లో తీసుకుంటున్న చర్యలపై కిందివిధంగా తాజా సమాచారం ప్రకటించింది:

రహదారి రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ తేదీ 24.03.26 నాటి లేఖ ద్వారా సీజీడీ మౌలిక సదుపాయాలకు సంబంధించిన దరఖాస్తులను ప్రాధాన్యత ప్రాతిపదికన ప్రాసెస్ చేయడానికి, 'తగ్గించిన కాలపరిమితులతో సీజీడీ మౌలిక సదుపాయాల కోసం వేగవంతమైన ఆమోద విధాన ప్రణాళిక'ను 3 నెలల పాటు ప్రత్యేకంగా అమలు చేస్తోంది.

నిత్యావసర వస్తువుల చట్టం-1955 కింద సహజ వాయువు, పెట్రోలియం ఉత్పత్తుల పంపిణీ (పైప్‌లైన్‌లు, ఇతర సౌకర్యాలను ఏర్పాటు చేయడం, నిర్మించడం, నిర్వహించడం, విస్తరించడం ద్వారా) ఉత్తర్వులు-2026ను 24.03.2026 తేదీ గల గెజిట్ ద్వారా భారత ప్రభుత్వం జారీ చేసింది. ఈ ఉత్తర్వులు దేశవ్యాప్తంగా పైప్‌లైన్‌లు వేయడానికి, విస్తరించడానికి ఒక క్రమబద్ధమైన, కాలపరిమితితో కూడిన విధాన ప్రణాళికను అందిస్తాయి. ఇది అనుమతులు, భూమి లభ్యతలో జాప్యాలను పరిష్కరించి, నివాస ప్రాంతాలు సహా సహజ వాయువు మౌలిక సదుపాయాల వేగవంతమైన అభివృద్ధికి వీలు కల్పిస్తుంది. ఇది పీఎన్‌జీ నెట్‌వర్క్ వృద్ధిని వేగవంతం చేస్తుందని, మారుమూల ప్రాంతాలతో కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని, పరిశుద్ధ ఇంధనాలకు మారడానికి మద్దతునిస్తుందని, తద్వారా ఇంధన భద్రతను బలోపేతం చేసి భారత గ్యాస్ ఆధారిత ఆర్థిక వ్యవస్థను ముందుకు నడిపిస్తుందని భావిస్తున్నారు.

డీ-పీఎన్‌జీ కనెక్షన్‌లను వేగవంతం చేయాలని సీజీడీ సంస్థలను పీఎన్‌జీఆర్‌బీ ఆదేశించింది. పీఎన్‌జీ విస్తరణలో వేగాన్ని కొనసాగించడానికి నేషనల్ పీఎన్‌జీ డ్రైవ్ 2.0ను 30.06.2026 వరకు పొడిగించారు.

పరిశుద్ధమైన, మరింత సురక్షితమైన, స్వయం సమృద్ధిగల ఇంధన భవిష్యత్తును ప్రోత్సహించడం లక్ష్యంగా భారత ప్రభుత్వం రాష్ట్ర సీబీజీ విధానం కోసం నమూనా ముసాయిదాను అభివృద్ధి చేసింది. ఈ నమూనా విధానం... సీబీజీ అభివృద్ధి కోసం రాష్ట్రాలు తమ సొంత, పెట్టుబడిదారులకు అనుకూలమైన, అమలుకు అనువుగా ఉండే వ్యవస్థను సృష్టించుకోవడానికి వీలు కల్పించే ఒక సమగ్రమైన, సరళమైన మార్గదర్శక విధాన ప్రణాళికగా పనిచేయడానికి ఉద్దేశించినది. దీనిని ఎంచుకున్న రాష్ట్రాలకు, వాణిజ్య ఎల్‌పీజీ అదనపు కేటాయింపుల తదుపరి విడతలో ప్రాధాన్యమిస్తారు.

ఎమ్‌హోఈఎఫ్‌సీసీ 07.04.2026 తేదీ నాటి ఉత్తర్వుల ద్వారా... సీజీడీ నెట్‌వర్క్, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి, నిర్వహించడానికి 15 రోజుల్లోపు అనుమతి మంజూరు చేసేందుకు ఎస్‌పీసీబీ, పీసీసీలకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని సీపీసీబీని ఆదేశించింది.

మార్చి 2026 నుంచి, సుమారు 6.04 లక్షల పీఎన్‌జీ కనెక్షన్‌లకు గ్యానిషికేషన్ పూర్తయింది. అదనంగా 2.68 లక్షల కనెక్షన్‌ల కోసం మౌలిక సదుపాయాలు కల్పించారు. దీంతో మొత్తం కనెక్షన్‌ల సంఖ్య 8.72 లక్షలకు చేరింది. కొత్త కనెక్షన్‌ల కోసం సుమారు 6.73 లక్షల మంది వినియోగదారులు నమోదు చేసుకున్నారు.

02.05.2026 వరకు 43,630 కంటే ఎక్కువ మంది పీఎన్‌జీ వినియోగదారులు వెబ్‌సైట్ ద్వారా తమ ఎల్‌పీజీ కనెక్షన్‌లను వదులుకున్నారు.

ముడి చమురు స్థితి, రిఫైనరీ కార్యకలాపాలు

అన్ని రిఫైనరీలు తగినంత ముడి చమురు నిల్వలతో అధిక సామర్థ్యంతో పనిచేస్తుండగా... పెట్రోల్, డీజిల్ నిల్వలు తగినంతగా నిర్వహిస్తున్నారు.

గృహ వినియోగానికి మద్దతుగా రిఫైనరీల నుంచి దేశీయ ఎల్‌పీజీ ఉత్పత్తిని పెంచారు.

దేశీయ మార్కెట్‌కు పెట్రోకెమికల్ ఫీడ్‌స్టాక్ సరఫరా లభ్యతను నిర్ధారించడానికి అంతర్-మంత్రిత్వ శాఖల సంయుక్త కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. సెంటర్ ఫర్ హై టెక్నాలజీ నిర్ధారించిన విధంగా కీలక రంగాలకు సీ3 ఉ సీ4 స్ట్రీమ్‌ల నిర్దిష్ట కనీస పరిమాణాలను అందుబాటులో ఉంచడానికి భారత ప్రభుత్వం 01.04.2026 తేదీ నాటి ఉత్తర్వు ద్వారా పెట్రోకెమికల్ కాంప్లెక్స్‌లు సహా ఆయిల్ రిఫైనరీ కంపెనీలనూ అనుమతించింది.

ఫార్మాస్యూటికల్స్ విభాగం, రసాయనాలు-పెట్రో కెమికల్స్ విభాగం, పరిశ్రమలకు ప్రోత్సాహం-అంతర్గత వాణిజ్య విభాగం ద్వారా అందిన అభ్యర్థనల ఆధారంగా... ఫార్మా, రసాయన రంగ కంపెనీలకు ఎల్‌పీజీ పూల్ నుంచి రోజుకు 1000 మెట్రిక్ టన్నులు కేటాయించారు.

9 ఏప్రిల్ 2026 నుంచి ముంబయి, కొచ్చి, వైజాగ్, చెన్నై, మధుర, గుజరాత్ రిఫైనరీలు రసాయన, ఫార్మా, పెయింట్ పరిశ్రమలకు 10,600 మెట్రిక్ టన్నులకు పైగా ప్రొపైలిన్, 1400 మెట్రిక్ టన్నులకు పైగా బ్యూటైల్ అక్రిలేట్‌ను విక్రయించాయి.

రిటైల్ ఇంధన లభ్యత, ధరల సంబంధిత చర్యలు

దేశవ్యాప్తంగా అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లు యధావిధిగా పనిచేస్తున్నాయి.

మధ్యప్రాచ్య సంక్షోభం ముడి చమురు ధరల్లో అసాధారణ పెరుగుదలకు దారితీసింది. వినియోగదారులను అధిక ధరల నుంచి ఆదుకోవడానికి భారత ప్రభుత్వం పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ. 10 చొప్పున ఎక్సైజ్ సుంకాన్ని తగ్గించింది.

దేశీయ మార్కెట్లో ఈ ఉత్పత్తుల లభ్యతను నిర్ధారించడానికి, భారత ప్రభుత్వం 30.04.2026 తేదీ నాటి గెజిట్ నోటిఫికేషన్ ద్వారా డీజిల్‌పై ఎగుమతి సుంకాన్ని లీటరుకు రూ. 55.50 నుంచి రూ. 23కు తగ్గించింది. ఏటీఎఫ్‌పై సుంకాన్ని లీటరుకు రూ. 42 నుంచి రూ. 33 కు తగ్గించింది.

వదంతుల కారణంగా కొన్ని రిటైల్ అవుట్‌లెట్లలో భయాందోళనతో కొనుగోళ్లు జరుగుతున్నాయి. దేశంలోని అన్ని పెట్రోల్ పంపుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు తగినంత అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. పెట్రోల్, డీజిల్ సాధారణ రిటైల్ ధరల్లో ఎలాంటి మార్పు లేదు. పీఎన్‌యూ ఓఎంసీల రిటైల్ అవుట్‌లెట్లలోనూ ధరల పెంపు లేదు.

ఈ ప్రాంతంలో పనిచేస్తున్న భారతీయ నౌకలు, నావికుల భద్రత కోసం ఓడరేవులు, నౌకాయానం, జల రవాణా మంత్రిత్వ శాఖ అవసరమైన చర్యలను చేపట్టింది. మంత్రిత్వ శాఖ కింది విషయాలను పేర్కొన్నది:

నావికుల సంక్షేమం, నిరంతరాయ నౌకా వాణిజ్య కార్యకలాపాలను నిర్ధారించడం కోసం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, భారత మిషన్లు, నౌకా వాణిజ్య రంగ భాగస్వాములతో ఓడరేవులు, నౌకాయానం, జల రవాణా మంత్రిత్వ శాఖ సమన్వయం కొనసాగిస్తోంది.

నౌక సమాచారం: మార్షల్ దీవుల జెండా కలిగిన ఎమ్‌టీ సర్వ్ శక్తి (ఐఎమ్‌వో నం. 9350599) పేరు గల ఎల్‌పీజీ రవాణా నౌక 46,313 మెట్రిక్ టన్నుల ఎల్‌పీజీ (భారతీయ సరుకు)ని తీసుకువెళుతూ... 18 మంది భారతీయులు సహా 20 మంది సిబ్బందితో ఈ నెల 2న హర్మూజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఈ నెల 13న ఇది విశాఖపట్నం చేరుకుంటుందని అంచనా.

ఈ ప్రాంతంలోని భారతీయ నావికులంతా సురక్షితంగా ఉన్నారు. గత 24 గంటల్లో భారత జెండా ఉన్న నౌకలకు సంబంధించి ఎలాంటి ఘటన జరగలేదు.

డీజీ షిప్పింగ్ కంట్రోల్ రూమ్ తాజా సమాచారం: ప్రారంభమైనప్పటి నుంచి ఈ కంట్రోల్ రూమ్ 8,373 కాల్‌లు, 17,965 కంటే ఎక్కువ ఈమెయిళ్లను నిర్వహించింది. గత 24 గంటల్లో 38 కాల్‌లు, 127 ఈమెయిళ్లూ అందాయి.

డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్ (డీజీ షిప్పింగ్) ద్వారా గల్ఫ్ ప్రాంతంలోని వివిధ ప్రదేశాల నుంచి గత 24 గంటల్లో స్వదేశానికి వచ్చిన 31 మంది సహా... ఇప్పటివరకు మొత్తం 2,953 మందికి పైగా భారతీయ నావికులను సురక్షితంగా స్వదేశానికి రప్పించడానికి మంత్రిత్వ శాఖ సౌకర్యం కల్పించింది.

దేశవ్యాప్తంగా పోర్ట్ కార్యకలాపాలు సాధారణంగా కొనసాగుతున్నాయి. ఎటువంటి రద్దీ నమోదు కాలేదు.

ఈ ప్రాంతంలో భారతీయుల భద్రత

విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ గల్ఫ్, పశ్చిమాసియా ప్రాంతంలోని పరిణామాలను పర్యవేక్షిస్తూనే ఉంది. ఈ ప్రాంతంలోని భారతీయ పౌరుల భద్రత, రక్షణ, సంక్షేమాన్ని నిర్ధారించడంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. కింది విషయాలను తెలియజేసింది:

సమాచార మార్పిడి, కృషి విషయంలో మరింత మెరుగైన సమన్వయం కోసం రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిరంతరం సంప్రదింపులు జరుపుతోంది.

భారత రాయబార కార్యాలయాలు, కాన్సులేట్‌లు సకాలంలో సహాయం అందించడానికి ఇరవై నాలుగు గంటలూ పనిచేసే హెల్ప్‌లైన్‌లను నిర్వహిస్తున్నాయి. మన పౌరులకు చురుగ్గా సహాయం అందిస్తున్నాయి. అవి స్థానిక ప్రభుత్వాలతోనూ సన్నిహిత సంబంధాలను కొనసాగిస్తున్నాయి.

స్థానిక ప్రభుత్వ మార్గదర్శకాలు, విమాన ప్రయాణ పరిస్థితులు, కాన్సులర్ సేవలు, భారత పౌరుల కోసం చేపడుతున్న వివిధ సంక్షేమ చర్యలకు సంబంధించిన సమాచారం సహా తాజా సూచనలను ఎప్పటికప్పుడు జారీ చేస్తున్నారు.

భారతీయ మిషన్లు స్థానిక భారతీయ పౌరులతో చురుగ్గా మమేకమై ఉన్నాయి. వారి సమస్యలను పరిష్కరించడం కోసం వారు భారతీయ పౌర సంఘాలు, సంస్థలు, వృత్తిపరమైన నిపుణుల బృందాలు, భారతీయ కంపెనీలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నారు.

ఈ ప్రాంతంలోని భారతీయ నావికుల సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోంది. భారతీయ మిషన్లు స్థానిక అధికారులు, ఏజెన్సీలతో సమన్వయం చేయడం, కాన్సులర్ సహాయం అందించడం, స్వదేశానికి తిరిగి రావాలనే అభ్యర్థనలకు సహాయం చేయడం సహా వారికి అన్ని విధాలా సహాయం అందిస్తున్నాయి.

ఈ ప్రాంతం నుంచి భారత్‌లోని పలు గమ్యస్థానాలకు అదనపు విమానాలు నడుస్తుండటంతో, మొత్తం విమానయాన పరిస్థితి మెరుగుపడుతూనే ఉంది.

మే 2న, యూఏఈ జనరల్ సివిల్ ఏవియేషన్ అథారిటీ... యూఏఈ గగనతలంలో సాధారణ విమానయాన కార్యకలాపాలను పూర్తిగా పునఃప్రారంభించినట్లు, తాత్కాలిక ముందుజాగ్రత్త చర్యలను ఎత్తివేసినట్లు ప్రకటించింది. భారతీయ, యూఏఈ విమానయాన సంస్థలు యూఏఈ నుంచి భారత్‌లోని పలు గమ్యస్థానాలకు విమానాలను నడుపుతున్నాయి.

సౌదీ అరేబియా, ఒమన్‌లోని వివిధ విమానాశ్రయాల నుంచి భారత్‌లోని పలు గమ్యస్థానాలకు విమాన సర్వీసులు కొనసాగుతున్నాయి.

ఖతార్ గగనతలం పాక్షికంగా తెరుచుకుంది. ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, ఖతార్ ఎయిర్‌వేస్ సంస్థలు భారత్‌లోని పలు గమ్యస్థానాలకు విమానాలను నడుపుతున్నాయి.

కువైట్ గగనతలం తెరుచుకుంది. జజీరా ఎయిర్‌వేస్, కువైట్ ఎయిర్‌వేస్ సంస్థలు కువైట్ నుంచి భారత్‌కు విమాన కార్యకలాపాలను పునఃప్రారంభించాయి.

బహ్రెయిన్ గగనతలం తెరిచి ఉంది. ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, గల్ఫ్ ఎయిర్ సంస్థలూ బహ్రెయిన్ నుంచి భారత్‌లోని పలు గమ్యస్థానాలకు విమానాలను నడుపుతోంది.

ఈ ప్రాంతంలోని గమ్యస్థానాలకు పరిమిత విమాన కార్యకలాపాలతో ఇరాక్ గగనతలం తెరిచి ఉంది. దీనిని భారత్‌కు తిరిగి వచ్చే ప్రయాణం కోసం ఉపయోగించుకోవచ్చు.

ఇరాన్ గగనతలం సరుకు రవాణా, చార్టర్డ్ విమానాల కోసం పాక్షికంగా తెరిచి ఉంది. భారత పౌరులు ఇరాన్‌కు ప్రయాణించకుండా ఉండాలని, ఇప్పటికే అక్కడ ఉన్నవారు భారత రాయబార కార్యాలయం మద్దతుతో భూ సరిహద్దు మార్గాల ద్వారా స్వదేశానికి తిరిగి వెళ్లాలని కోరడమైనది. ఇప్పటివరకు, టెహ్రాన్‌లోని భారత రాయబార కార్యాలయం భూ సరిహద్దు మార్గాల ద్వారా 2,504 మంది భారత పౌరులు ఇరాన్ నుంచి బయటకు వెళ్ళడానికి సౌకర్యం కల్పించింది.

ఇజ్రాయెల్ గగనతలం తెరిచి ఉంది. ఈ ప్రాంతంలోని గమ్యస్థానాలకు పరిమిత విమాన కార్యకలాపాలు పునఃప్రారంభమయ్యాయి. వీటిని భారత్‌కు తిరిగి రావడం కోసం ఉపయోగించుకోవచ్చు.

"ఆరోగ్య కేంద్రాల్లో మంటల నుంచి సురక్ష"... దేశవ్యాప్త ప్రతిజ్ఞా కార్యక్రమానికి కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి పుణ్య సలిల శ్రీవాస్తవ సారథ్యం

నల్గొండ, మే 4:దేశమంతటా అగ్ని ప్రమాదాల నివారణ వారోత్సవాన్ని ఈ నెల 4 నుంచి 10వ తేదీ వరకు పాటిస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతాల భాగస్వామ్యంతో, సంబంధిత కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలతో సమన్వయంతో ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నారు.

"ఆరోగ్య కేంద్రాల్లో అగ్ని ప్రమాదాల నివారణ" అంశంపై ప్రతిజ్ఞను స్వీకరించే కార్యక్రమాన్ని దేశం నలు మూలలా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి పుణ్య సలిల శ్రీవాస్తవ నాయకత్వం వహించారు. అగ్ని ప్రమాదాలు సంభవించకుండా నివారణ చర్యలు అమలు చేయడం, ఒకవేళ ప్రమాదాలు జరిగితే ఆ సమయంలో వాటిని ఎదుర్కోవడానికి సర్వ సన్నద్ధంగా ఉండడం, తగిన ప్రణాళికలను అమలు పరచడం వంటి ఆలోచనలకు ఆచరణ రూపాన్ని ఇవ్వడంలో ఆస్పత్రులతోపాటు ఆసక్తిదారు వర్గాలు ఉమ్మడిగా కట్టుబడి ఉంటాయని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.ఈ సంవత్సరంలో అగ్ని ప్రమాద నివారణ వారోత్సవానికి "సేఫ్ స్కూల్స్, సేఫ్ హాస్పిటల్స్, అండ్ ఎ ఫైర్ సేఫ్టీ అవేర్ సొసైటీ: టుగెదర్ ఫర్ ఫైర్ ప్రివెన్షన్" (సురక్షిత పాఠశాలలు, సురక్షిత ఆసుపత్రులతో పాటు సురక్ష జాగృతి కలిగిన సమాజం: అగ్ని ప్రమాదాల నివారణ బాటలో కలిసి నడుద్దాం)ను ఇతివృత్తంగా ఎంపిక చేసినట్లు కేంద్ర ఆరోగ్య కార్యదర్శి శ్రీమతి పుణ్య సలిల శ్రీవాస్తవ తన ప్రసంగంలో వెల్లడించారు. ఈ ఇతివృత్తం మన సంస్థల్లో భద్రతను ఉమ్మడి, సామూహిక బాధ్యతగా చాటిచెబుతుందని ఆమె అన్నారు. ప్రస్తుత మౌలిక సదుపాయాలను పునస్స మీక్షించుకొనేందుకు, ఇప్పటి కేంద్రాల్లో రక్షణ ఉందా అని మదింపు చేసేందుకు, భర్తీ చేయాల్సిన లోపాలను, లోటుపాట్లను గుర్తించేందుకు ఒక అవకాశాన్ని ఫైర్ సేఫ్టీ వీక్ అందిస్తోందని శ్రీమతి శ్రీవాస్తవ తెలిపారు. సామర్థ్యాలను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేస్తూ, అగ్ని ప్రమాదాల సమయంలో దీటుగా ప్రతిస్పందించడానికి ఆరోగ్య సంరక్షణ వృత్తి నిపుణులకు తగినంత శిక్షణనీ, జాగరూకతనీ అందించాలని ఆమె సూచించారు. అగ్ని ప్రమాదాల నుంచి రక్షణకు చేపడుతున్న చర్యల ఆడిట్ వివరాలను క్రమం తప్పకుండా ఐహెచ్ఐపీ పోర్టల్లో నిరంతరం పొందుపరుస్తూ ఉండాల్సిందిగా అన్ని రాష్ట్రాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు ఆమె విజ్ఞప్తి చేశారు. ఇలాంటి చర్యలు సంబంధిత ప్రణాళికలను పాటించడాన్ని సంస్థాగతీకరిస్తాయనీ, భద్రతా ప్రమాణాల ప్రాముఖ్యాన్ని ఎప్పటికప్పుడు గుర్తు చేస్తుంటాయనీ ఆమె అన్నారు. అగ్ని ప్రమాదాల నుంచి రక్షణ పొందడానికి రూపొందించిన ఐజీఓటీ పాఠ్యక్రమాన్ని ఇప్పటికే ప్రభుత్వ సంస్థలతో పాటు 50,000 కన్నా ఎక్కువ మంది పూర్తి చేయడం సంతోషంగా ఉందని కేంద్ర ఆరోగ్య కార్యదర్శి అన్నారు. ఈ ప్రయత్నాలను మరింత ముమ్మరం చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశమంతటా అగ్ని ముప్పు నుంచి తప్పించుకొనేందుకు ప్రణాళికలను పటిష్టపరచడంలో ప్రజలను భాగస్వాములను చేసినప్పుడు అర్థవంతమైన, నిరంతర ప్రభావాన్ని ప్రసరింపచేయగలమని చెబుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు.

జాతీయ విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ (ఎన్‌డీఎమ్ఏ) సభ్యుడు, ప్రధానాధికారి శ్రీ కృష్ణ ఎన్. వత్స మాట్లాడుతూ, ఆరోగ్య సంరక్షణ కేంద్రాల్లో ప్రమాదం జరగడానికి ముందే అలాంటి వాటికి ఆస్కారాన్ని ఇవ్వకుండా తగిన జాగ్రత్త చర్యలను తీసుకోవాల్సిన, కొన్ని పటిష్ఠ వ్యవస్థలను నెలకొల్పుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆనువంశ్రుల్లో ఫైర్ సేఫ్టీని బలోపేతం చేయడానికి దేశవ్యాప్తంగా ప్రచార ఉద్యమాన్ని చేపట్టాలని ఆయన అన్నారు. ఈ దిశగా అయిదు ప్రాంతీయ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని ఎన్‌డీఎమ్ఏ ఆలోచిస్తోందని, ఇదే రకం కార్యక్రమాలను రాష్ట్ర స్థాయిలోనూ జిల్లా స్థాయిలోనూ చేపట్టి సామర్థ్యంతో పాటు సన్నద్ధతను పెంచుతారని ఆయన తెలిపారు. ఎప్పటికప్పుడు ఆడిట్ల నిర్వహణ కోసం స్వీయ ప్రమాణీకరణ యంత్రాంగాలను ఏర్పాటు చేయడం ముఖ్యమనీ, అగ్ని ప్రమాదాల నుంచి రక్షణ పొందడానికి తీసుకోవాల్సిన చర్యలపై నిరంతర జాగృతి కార్యక్రమాలను అమలు చేస్తుండాలనీ ఆయన అన్నారు. ఆసుపత్రి స్థాయిలో సన్నాహక చర్యలను రూపొందించుకోవడానికి ప్రాధాన్యాన్ని ఇవ్వాలని ఆయన సూచించారు. మంటలు చెలరేగిన సమయాల్లో ప్రతిస్పందించగలిగే సుశిక్షితులైన ఆరోగ్య సంరక్షణ వృత్తినిపుణులు ప్రతి ఆసుపత్రిలో ఉండాలనీ, ఒకవేళ మంటలు వ్యాపిస్తే అక్కడి నుంచి రోగులను, వారి బంధువులను ఆసుపత్రి నుంచి బయటకు పంపించే పద్ధతులను స్పష్టంగా పేర్కొనడంతో పాటు ఆ పద్ధతులను తరచు ప్రయోగాత్మకంగా అమలు చేయడం మరీ మంచిదనీ ఆయన అన్నారు.

స్వయంకృషితో ప్రధాన న్యాయమూర్తి అయిన లీలా సేథ్

అఖండ భారతావనిలో సహస్రాబ్దుల కాల గమనంలో మహిళల పాత్ర అనేక గొప్ప మార్పులకు గురవుతూ వచ్చింది. భర్తను ఎన్నుకొనే హక్కుని మహిళలు కలిగి ఉండేవారని ఋగ్వేద శ్లోకాలు తెలుపు తున్నాయి. పతంజలి, కాత్యాయనుడు వంటి వారి రచనల ప్రకారం, వేదకాలపు ఆరంభంలో మహిళలు చదువుకోనే వారని తెలుస్తోంది.

క్రమానుగతంగా, మధ్యయుగ సమాజంలో మహిళల స్థాయి దిగజారింది. కొన్ని వర్గాలలో సతీ సహగమనం, బాల్య వివాహాలు, వితంతు పునర్వివాహాల నిషేధం వంటివి భారతదేశం.లోని కొన్ని వర్గాల సామాజిక జీవనంలో భాగమయ్యాయి.

ఆధునిక భారతంలో రామ్ మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, జ్యోతిరావు ఫులే మొదలైన సంఘసంస్కర్తలు మహిళా అభ్యున్నతికి పోరాడారు. సతీసహగమనం, జౌహర్, దేవదాసివంటి ఆచారాలు సంఘ సంస్కర్తల కృషి వల్ల నిషేధించ బడ్డాయి.

భికాజి కామా, డా. అనీ బిసెంట్, ప్రీతిలత వడ్డేదార్, విజయలక్ష్మి పండిట్, రాజకుమారి అమ్రిత్ కౌర్, అరుణ అసఫ్ ఆలీ, సుచేత కృపలానీ, కస్తుర్బా గాంధీ. ముత్తులక్ష్మి రెడ్డి, దుర్గాబాయి దేశ్ముఖ్ మొదలైన మహిళలు భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారు.

స్వాతంత్ర్య పోరాటం నుండి అనేక సామాజిక సంస్కర్తలతో , సమాన హక్కులు మరియు మహిళా సాధికారతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడింది.

ఇక ఆధునిక భారత దేశంలో, స్త్రీలు ముందడుగు వేసి ఉన్నత పదవులు నిర్వహించారు. స్వాతంత్ర్య సిద్ధి అనంతరం మహిళలు ముఖ్య పదవులను అలంకరించారు.

దేశ ప్రథమ పౌరురాలుగా, ప్రధానిగా, గవర్నరుగా నీఎం లుగా, కేంద్ర, రాష్ట్ర మంత్రులుగా, న్యాయ మూర్తులుగా, వివిధ పదవులలో మహిళలు రాణించే అవకాశం వచ్చింది. వస్తున్నది.

అలాంటి ఉన్నత పదవులు అలంకరించిన వారిలో సమర్థతతో పైకి వచ్చిన మహిళ లీలా సేథ్.....

లీలా సేథ్ (20 అక్టోబరు 1930 – 5 మే 2017) ఢిల్లీ హైకోర్టు కు మొదటి మహిళా న్యాయమూర్తి. 1991 ఆగస్టు 5న రాష్ట్ర హైకోర్టుకు మొదటి ప్రధాన న్యాయమూర్తిగా భాద్యతలు చేపట్టారు.

మే 5...లీలా సేథ్ వర్ధంతి

లీలా సేథ్ లక్నోలో 1930లో జన్మించారు. అస్సాం రైల్ లింక్ ప్రాజెక్టులో స్టెనోగ్రాఫర్‌గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. ఆమె వివాహం ప్రేమ్‌నాథ్ సేథ్తో జరిగిన క్రమంలో భర్తతో లండన్ వెళ్ళారు. 1958లో లండన్ బార్ పరీక్షల్లో టాప్‌గా నిలిచిన తొలి మహిళగా రికార్డు సృష్టించారు. ఆ పరీక్షకు కొన్ని రోజుల ముందే మగబిడ్డకు జన్మనిచ్చారు. దాంతో బిడ్డను ఎత్తుకుని ఉన్న లీలా సేథ్ ఫోటోను 'మదర్-ఇన్-లా' అనే క్యాప్షన్‌తో లండన్ పత్రిక ప్రచురించడం జరిగింది.

అదే ఏడాది ఐఎఎన్ అధికారిగా ఎంపికయ్యారు. కాని ఆమెకు న్యాయవాది వృత్తిపట్ల అభిమానంతో ఆ వృత్తిని చేపట్టారు. 1959వ సంవత్సరంలో కొల్‌కతా హైకోర్టులో న్యాయవాదిగా, తర్వాత సుప్రీంకోర్టులో పేరు నమోదు చేసుకున్నారు. పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా తొలుత ప్రాక్టీస్ చేసి, పదేళ్లు ఉన్నారు. తర్వాత. కోల్ కతా లో కొంత కాలం ఉన్నాక ఢిల్లీ వెళ్లి అక్కడ ఐదేళ్లు ముఖ్యమైన పలు విభాగాల్లో పనిచేశారు. తరువాత ఢిల్లీ హైకోర్టుకు 1978లో తొలి మహిళా న్యాయమూర్తిగా నియమితులయ్యారు. హైకోర్టుల్లో తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా గుర్తింపు దక్కించు కున్నారు. ఆగస్టు 5, 1991న హిమాచల్ ప్రదేశ్ హైకోర్టుకు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఏడాది తర్వాత పదవీ విరమణ చేశారు.

తరువాత కూడా 'లా కమిషన్ ఆఫ్ ఇండియా'లో 2000 సంవత్సరం వరకూ పనిచేశారు. అప్పుడే హిందూ వారసత్వ చట్టంలో కొన్ని సవరణలు చేశారు. అందులో భాగంగా ఉమ్మడి కుటుంబ ఆస్తిలో కూతుళ్లకు కూడా సమానహక్కు ఉంటుందని తీసుకొచ్చిన సవరణలో ఆమె పాత్ర గణనీయమైనది.

డిసెంబర్ 2012లో జరిగిన నిర్భయ ఘటన తరువాత నాటి కేంద్ర యుపిఏ ప్రభుత్వం జస్టిస్ జె ఎస్ వర్మతో కూడిన కమిటీని ఏర్పాటు చేసింది. అందులో లీలాసేథ్ కూడా సభ్యురాలు. కమిటీ ఏర్పడిన నెలరోజులకే అంటే జనవరి 23, 2013న ఈ కమిటీ తమ నివేదికను ప్రభుత్వానికి అందించింది.అనారోగ్యంతో బాధపడుతూ లీలా సేథ్ 5, 2017 న తన 86వ యేట నోయి డాలోని తన నివానంలో మరణించారు.

-రామ కిష్టయ్య సంగన భట్ల,
9440595494

మోదీ పర్యటన, హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి

- బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్

రాజన్న సిరిసిల్ల, మే 4:(నేటినిజం ప్రతినిధి): భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ మూడవసారి ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ పర్యటనకు, ఈ నెల 12న పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో జరగనున్న హిందూ ఏక్తా యాత్ర సమావేశాలను విజయవంతం చేయాలనే ఉద్దేశంతో వేములవాడ అర్బన్ మండల భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించారు .మండల అధ్యక్షుడు బుర్ర శేఖర్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధాని పర్యటనను ఘనంగా స్వాగతించడంతో పాటు హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మెంబర్ చింతపల్లి వెంకటేశ్వరరావు, యువ మోర్చా రాష్ట్ర నాయకులు జింక అనిల్, మండల ప్రధాన కార్యదర్శి చంద్రగిరి ప్రశాంత్, మండల ఉపాధ్యక్షులు ఎరుగోకుల రమేష్, తిప్పరవేణి రాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు గొనె భాస్కర్, నాయకులు పేరంగాని మల్లేశం, కోల నూరి సంజీవరెడ్డి, పోచంపల్లి బాను, కంసాని రాము, ముడికే రాములు, పల్లెబోయిన శేఖర్, పల్లెబోయిన కనకరాజు, నాంపల్ల తిరుపతి, ముదాం శ్రీనివాస్, దామోదర్ రెడ్డి, నాగరాజు, బొల్లు తిరుపతి, మరిపెద్ది వికాస్ తదితరులు పాల్గొన్నారు.

మూడు రాష్ట్రాల గెలుపుతో.. గరిడేపల్లిలో బీజేపీ సంబురాలు

నల్గొండ, మే 4:పశ్చిమ బెంగాల్‌తో పాటు మూడు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా సోమవారం గరిడేపల్లి మండల కేంద్రంలో బిజెపి శ్రేణులు అంబురాన్ని అంటిన సంబరాలు జరుపు కున్నారు . గరిడేపల్లి మండల పార్టీ అధ్యక్షులు కుక్కడపు వెంకటేశ్వర్లు గౌడ్ ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్ కోటను బద్దలు కొట్టి, ప్రజలు చారిత్రాత్మక తీర్పునిస్తూ బిజెపికి పట్టం కట్టడంపై నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పార్టీ కార్యకర్తలు టపాసులు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేస్తూ జై శ్రీరామ్, నరేంద్ర మోదీ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అందిస్తున్న సుపరిపాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, ఈ విజయమే అందుకు నిదర్శనమని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కూడా బిజెపి జెండా ఎగరడం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు బాల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు చిత్తలూరు సోమయ్య గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నర్సింగ్ అంజయ్య గౌడ్, మండల ఉపాధ్యక్షులు నర్సింగ్ నాగ సైదులు, ప్రధాన కార్యదర్శి కామ్పాటి రాజు, పగిడి రాధాకృష్ణ, కిత రమేష్, బొమ్మ బాలకృష్ణ, గుగులోతు రాజు నాయక్, కుక్కడపు లక్ష్మయ్య గౌడ్, రాజు నాయక్, మోదాల గంగాధర్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతులు వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారుల సేవలు వినియోగించుకోవాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల, మే 4: (నేటినిజం ప్రతినిధి): తంగళ్లపల్లి మండలం తాడూరు గ్రామంలోని రైతు వేదికలో సోమవారం వ్యవసాయ శాఖ, ఉద్యానవన శాఖ, సహకార శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా, ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జయ జయహే తెలంగాణ పాటను వినిపిం చారు. నేలల సంరక్షణపై ప్రతిజ్ఞ చేశారు. సన్న వడ్లు, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులు సాగులో యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం, దిగుబడి, సన్న వడ్లకు రాష్ట్ర ప్రభుత్వ బోనస్ తదితర అంశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులను సన్మానించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి మార్చి 6వ తేదీన ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జూన్ 12వ తేదీ వరకు 10 శాఖల ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, చెత్తాచెదారం తొలగింపు పనులు చేయించామని వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వారోత్సవాల సందర్భంగా రెసిడెన్షియల్ విద్యాలయాల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు, ఆరోగ్య అవగాహన సదస్సులు చేపట్టామని వెల్లడించారు.

ఆరు రకాల ప్రత్యేక వైద్య నిపుణులతో రోగ నిర్ధారణ పరీక్షలు, సేవలు అందించామని తెలిపారు. అరై వ్.. అలైవ్ కింద వాహనదారులకు ట్రాఫిక్ నియమాలు, నిబంధనలపై అవగాహన కల్పించామని తెలిపారు. డ్రైవర్లకు వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించామని పేర్కొన్నారు. మూడేండ్ల వయసు, అలాగే ఆరేండ్లలోపు పిల్లలు తమ నమీపంలోని అంగన్వాడీ కేంద్రంలో నమోదు కావాలని సూచించారు. పోషకాహారం, ఇతర సేవలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రతి నెలా పిల్లల ఎత్తు, బరువు కొలుస్తారని, ఎదుగుదల లోపించిన పిల్లలకు ప్రత్యేక వైద్యం, పోషకాహారం అందిస్తారని తెలిపారు.ఈ నెల 04 వ తేదీ నుంచి 09 వ తేదీ వరకు రైతు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నేలలు అన్ని ఒకే పోషకాలతో ఉండవని పేర్కొన్నారు. ఒక్కో నేలలో ఒక్కో విధమైన పోషకాలు ఉంటాయని వెల్లడించారు. ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించాలని, దీంతో భూసార వివరాలు వస్తాయని తెలిపారు. దానికి అనుగుణంగా నేలలో ఏ పంట వేయాలి, ఏ ఏ ఎరువులు, పురుగు మందులు ఎంత మోతాదులో వినియో గించాలో తెలుస్తుందని వెల్లడించారు. ఇష్టారీతిన ఎరువులు, పురుగు మందులు వాడటంతో నేల నిస్సారం అవుతుందని తెలిపారు. ఇష్టారీతిన ఎరువులు, పురుగు మందులు వాడిన పంట ఉత్పత్తుల వినియోగంతో అనారోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. రైతులు కచ్చితంగా శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు సాగు చేయాలని సూచించారు. రేషన్ దుకాణాలు, రెసిడెన్షియల్ విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. అందరూ సన్న బియ్యం వినియోగిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లు సాగు చేసే రైతులకు బోనస్ అందిస్తుందని వివరించారు. విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు సన్న వడ్లు సాగు చేయాలని పిలుపు నిచ్చారు.అధిక దిగుబడి, లాభాలు ఉన్న ఆయిల్ పామ్ ను రైతులు సాగు చేయాలని సూచించారు. మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్, అంతర పంటల సాగుకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. సిద్దిపేట జిల్లా నర్మెట్ట వద్ద ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల ప్రారంభించారని గుర్తు చేశారు. రైతులు ఆయిల్ పామ్ సాగు చేయాలని పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నర్సింగం, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్, డీపీఓ షర్ఫుద్దీన్, వ్యవసాయ కళాశాల ప్రొఫెసర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనకు పటిష్ట భద్రత ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

రాజన్న సిరిసిల్ల, మే 4:(నేటినిజం ప్రతినిధి): గంభీరవుపేట మండలంలో ఉపముఖ్యమంత్రి, మంత్రుల బృందం పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి గితే తెలిపారు. పర్యటన దృష్ట్యా గంభీరవుపేట మండలంలో ఏర్పాట్లను, హెలి ప్యాడ్ ను ఎస్పీ స్వయంగా అది, కారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి, అవాంఛనీయ సంఘ టనలకు తావు లేకుండా భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని అధికారులకు సూచిం చారు.ఎస్పీ వెంట రులు పాల్గొన్నారు.

డిఎస్పీ నాగేంద్ర చారి, ఎల్లారెడ్డిపేట సిఐ వెంకటేష్, స్పెషల్ బ్రాంచ్ సిఐ రవి, ఆర్ఐలు మధుకర్, రమేష్, ఎస్ఐ అనిల్ సిబ్బంది పాల్గొన్నారు.

పిఎంజె జువెల్లరీ దోపిడీ ఘటన

- బాధితులకు కాంగ్రెస్ నేతల పరామర్శ
-ప్రతిపక్షాలపై కాంగ్రెస్ నేతల తీవ్ర విమర్శలు

కరీంనగర్, మే4:(నేటినిజం ప్రతినిధి) నగరంలోని పిఎంజె జువెల్లరీ షాపులో జరిగిన దోపిడీ, కాల్పుల ఘటనపై ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సహా పలువురు కాంగ్రెస్ నేతలు సంఘటన స్థలాన్ని సందర్శించి, బాధితులను పరామర్శించారు.ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు డా. మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షుడు వైద్యుల అంజన్ కుమార్ కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. పోలీసుల నుండి వివరాలు తెలుసుకొని, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ జువెల్లరీ సిబ్బందిపై కాల్పులు జరగడం దురదృష్టకరమన్నారు. గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితి తిని పరిశీలించి, అవసరమైతే మెరుగైన చికిత్స కోసం హైదరా బాద్‌కు తరలిస్తామని తెలిఎారు.పోలీసులు వేగంగా స్పందిం చి 5?10 నిమిషాల్లో ఘటన స్థలానికి చేరుకొని, సీసీ ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు



ప్రారం భించారని చెప్పారు. దుండగులను తప్పకుండా పట్టుకొని నగలను రికవరీ చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి ఈ ఘటనను రాజకీయంగా మలుస్తున్నారని విమర్శించారు. పోలీసుల మనోధైర్యాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం సరైంది కాదన్నారు. డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఇలాంటి ఘటనల్లో ప్రతిపక్షం సంయమనం పాటించి బాధితు లకు అండగా ఉండాల్సిం దని అన్నార ు.బీఆర్ఎస్ హయాం లో కూడా అనేక ఘటనలు జరిగా యని గుర్తుచేస్తూ, కాంగ్రెస్ ప్రతివక్షంలో ఉన్నప్పుడు ఎప్పుడూ పరిస్థితులను రెచ్చగొట్టలేదని తెలిపారు.ప్రస్తుతం పోలీసులు చురుకుగా పనిచేస్తూ దుండగు లను పట్టుకునే దిశగా ముం దుకెళ్తున్నారని అన్నారు.డా. కవ్వంవల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఘటనపై సమాచారం అందిన వెంటనే పోలీసులు స్పందించి దర్యాప్తు ప్రారం భించారని చెప్పారు.ప్రస్తుతం క్లూస్ టీమ్ రంగంలోకి దిగి, ప్రత్యేక బృందాలు వివిధ రాష్ట్రాల్లో దుండగుల కోసం గాలిస్తు న్నా యని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలా అండ్ ఆర్డ ర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తో ందని పేర్కొన్నారు.ఈ సందర్భ నలో గుండాటి శ్రీనివాస్ రెడ్డి, కొరి వి అరుణ్ కుమార్, పులి కృష్ణ, కుంభాల రాజు కుమార్, జీడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ.20 లక్షల విలువైన 103 మొబైల్ ఫోన్ల రికవరీ

నల్గొండ, మే 4:సూర్యాపేట జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు రూ.20 లక్షల విలువ గల 103 ఫోన్లను పోలీసులు రికవరీ చేసి బాధితులకు అందజేశారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సెల్ ఫోన్ రికవరీ మేళాలో ఎస్పీ నరసింహ నంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుత ూ.. జిల్లా పోలీస్ ఏడాదిలో 1,635 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు తెలిపారు. నేరగాళ్లు మొబైల్ దొంగిలించి, వీక్ పాన్ వర్డ్స్ లను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే తదితర మద్యమాల ద్వారా డబ్బులు కాజేస్తున్నారన్నారు. మొబైల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం మొబైల్ ఫోన్ మాత్రమే కాకుండా తమ వ్యక్తిగత సమాచారంతో సహా డబ్బులను కూడా కోల్పోతున్నారన్నారు. ఒక్కో మొబైల్ రికవరీ చేయడానికి సైబర్ వారియర్స్ పోలీస్, టెక్నికల్ టీం, పోలీసు సిబ్బంది చాలా కృషి చేశారన్నారు. ఇతర రాష్ట్రాల వారి నుండి ఈ మొబైల్స్ ను రికవరీ చేసినట్లు తెలిపారు.

పోలీను ప్రజల ఆస్తుల రక్షణలో అణుక్షణం ప్రజల పక్షాన పని చేస్తుందన్నారు. తప్పుడు ప్రవర్తన కలిగిన వ్యక్తులకు, నేరాలకు పాల్పడే వారికి ఫ్రెండ్లీ పోలీస్ ఉండదని స్పష్టం చేశారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సిఇఐఆర్ పోర్టల్ నందు నమోదు చేసుకోవాలన్నారు. మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు చేసి సంభందిత పోలీసు స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో వివిధ రూపాల్లో వినియోగదారులు పోగొట్టుకున్న మొబైల్ ఫోన్స్ ను సి ఇ ఐ ఆర్ అప్లికేషన్ ద్వారా రికవరీ చేసి బాధితులకు అప్పగించడంలో కృషి చేస్తున్న ఐ.టి కోర్ సిబ్బందిని, పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఐటీ కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటీ కోర్ సిబ్బంది, పోలీస్ సైబర్ వారియర్స్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో డ్రైవింగ్

-ఆర్టీసీ డ్రైవర్ పై పిర్యాదు చేసిన ప్రయాణీకులు
-ఎంట్రీ ఇచ్చి బ్రీతింగ్ టెస్ట్ చేసి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్న పోలీసులు
-అడ్డంగా బుక్కైన డ్రైవర్

మెదక్, మే 4:మద్యం సేవించి ఆర్టీసీ బస్సు నడుపుతున్న డ్రైవర్ ను నర్సాపూర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

మద్యం సేవించి ఆర్టీసీ బస్సు నడుపుతున్నాడని బస్సు లో ఉన్న ప్రయాణికులు ఆందోళన చేయడం తో పాటు నర్సాపూర్ డిపో అధికారులకు ఫిర్యాదు చేయగా డిపోలోనే బస్సును నిలిపివేశారు. ఆ వెంటనే ప్రయాణికుల్లో కొందరు నర్సాపూర్ పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం చేరవేయగా డిపోకు చేరుకుని పోలీసులు బస్ డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని బ్రీతింగ్ పరీక్ష చేయడంతో డ్రైవర్ మద్యం సేవించి ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

మేడ్చల్ నుండి నర్సాపూర్ వస్తున్న బస్సులో సుమారు 70 మంది ప్రయాణికులు ఉన్నట్లు గుర్తించారు,ప్రయాణికుల పట్ల డ్రైవర్ చిరాకు వడదంతో ప్రయాణికులు డిపో మేనేజర్ కు ఫిర్యాదు చేశారు.

స్పందించిన నర్సాపూర్ ఆర్టీసీ అధికారులు బస్సును నర్సాపూర్ బస్టాండ్ లోనే నిలిపివేశారు.మద్యం సేవించిన డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకోగా ప్రయాణికుల ప్రయాణానికి అంతరాయం ఏర్పడకుండా అధికారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు.

'అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి'

నల్గొండ, మే 4: అంగన్‌వాడీ కేంద్రాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లు చంద్రకళ, విజయలక్ష్మి అన్నారు. సోమవారం కోదాడ మున్సిపాలిటీ పరిధిలోని 2, 3 అంగన్‌శాడీ కేంద్రాల్లో గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా పౌష్టికారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. వేసవి సెలవులను పురస్కరించుకుని బాలింతలు, గర్భిణీలు, పిల్లలకు ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి రేషన్ పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగేంద్రమ్మ, సూపర్‌వైజర్ పూజ పాల్గొన్నారు.

భారతదేశ రాజకీయ చరిత్రలో పద్దెనిమిదవ శతాబ్దపు ఉత్తరార్ధ భాగం ఎంతో కీలకమైన సమయం. బెంగాల్ నవాబు సిరాజుద్దౌలాను పరాజితుడ్ని చేసి, బెంగాల్ దివానిని హస్తగతం చేసుకున్న ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులు, దక్షణాదిని ఆక్రమించు కోవటానికి యుక్తులు, కుయుక్తులు పన్నుతున్నారు. ఈ సామ్రాజ్యవాద శక్తుల రాజ్యవిస్తరణ కాంక్షను అర్ధం చేసుకొలేని స్వదేశీపాలకులు పరస్పరం కలహించు కుంటున్నారు. ఆ సమయంలో "నేనున్నా నేనున్నా నంటూ.." భారత రాజకీయ చిత్రపటం మీద ఉదయించాడు "మైసూరు పులి"గా ఖ్యాతిగాంచిన టిపూ సుల్తాన్.

ఈ గడ్డ మీద నిలదొక్కుకుంటున్న ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులను తొడగొట్టి సవాల్ చేసిన టిపూ సుల్తాన్ 1750 నవంబర్ 10వ తేదీన కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లా దేవనహళ్ళి గ్రామంలో జన్మించాడు. అసమాన ధైర్యసాహసాలతో "దక్షిణ బారత దేశపు నెపోలిన్ "గా ఖ్యాతిగాంచిన, అరివీర భయంకరుడు హైదర్ అలీ, శ్రీమతి ఫాతిమా ఫక్రున్నిసాలు టిపూ తల్లి తండ్రులు.

విద్యాగంధం లేని హైదర్, తన బిడ్డ మంచి విద్యాబుద్దులు చెప్పించాడు. తండ్రి ప్రత్యేక పర్యవేక్షణలో యుద్ధ కళను టిపూ ఔపోసన పట్టాడు. ఆనాటి ప్రముఖ యోధులలో అగ్రగామిగా గుర్తింపు పొందిన టిపూ చిన్నతనం నుండి తండ్రి నాయకత్వంలో సాగిన అన్ని యుద్ధాలలో పాల్గొన్నాడు. ఏ అంశానికి సంబంధించినదైనా, ఎటువంటి విశిష్ట, సాంకేతిక సమాచారమైనా అధ్యయనం చేసిన ఆకళింపు చేసుకోవటం నూతనత్వాన్ని అనునిత్యం ఆహ్వానించే టిపూ, భారతీయ, పాశ్చాత్య తత్వవేత్తల, రాజనీతిజ్ఞుల గ్రంధాలను సేకరించి అధ్యయనం చేసాడు.

పదిహేను సంవత్సరాల వయస్సు వచ్చేసరికి రాజ్యపాలన వ్యవహారాలలో, తండ్రితోపాటుగా యుద్ధాలలో పాల్గొన గలిగిన స్థాయినీ, సామర్థ్యాన్ని సంతరించుకున్న టిపూ 1769-72 వరకు మారాఠాలతో సాగిన యుద్ధాలలో పాల్గొని, అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శించాడు. ప్రథమ మైసూరు యద్ధంలో బ్రిటీషర్ల కూటమి నుండి నిజాం నవాబును దూరం చేసేందుకు సాగిన ప్రయత్నాలలో భాగంగా చిన్న వయస్సులోనే చాకచక్యంగా దౌత్యం నడిపి, విజయం సాధించి రాజనీఙ్ఞడన్పించుకున్నాడు. తండ్రి బాటలో యుద్ధ కళలలో ప్రావీణ్యత సంపాదించిన, టిపూ పురాతన సాంప్రదాయ యుద్ధరీతులను అనుసరిస్తూనే, సాశ్చాత్య యుద్ధ వ్యూహాలను అనుగుణంగా సైన్యాన్ని అధునీకరించి మంచి తర్ఫీదు నిప్పించాడు. సరికొత్త ఆయుధాలను యుద్ధవ్యూహాలను రూపొందించిన విజయాలను రాచబాట వేసాడు. 1780లో కల్నల్ హంబర్ స్టోన్ని తరిమి కొట్టిన చారిత్రక సంఘటనలో ప్రముఖ పాత్ర వహించాడు.

దక్షణాదిలో మైసూరును బలిష్టమైన రాజ్యంగా రూపొందించాలని కలలుగన్న హైదర్ అలీ శత్రువు దాడుల నుండి తన రాజ్యాన్ని కాపాడుకునేందుకు అత్యధిక కాలం రణాభూమిలోనే గడిపి 1782 నవంబరు 6న, రణరంగంలో చివరి వ్వాస వదిలాడు. ఈ విషాద వార్త టిపూకి అందేనాటికి ఆయన మలబార్ తీరాన కల్నల్ హంబర్ స్టోన్ను తరిమి తరిమి కొడుతున్నాడు. తండ్రి కన్నుమూసిన వార్త విన్న టిపూ సత్వరమే శ్రీరంగపట్నం చేరుకుని, తన 31వ ఏట 1781డిసెంబర్ మాసంలో మైసూరు రాజ్యలక్ష్మిని చేబట్టాడు. చిన్న వయస్సులోనే శౌర్యపత్రాపాలతో వీరుడిగా ప్రజలను ఆకట్టుకున్న టిపూ, ''మైసూర్ సుల్తాన్'' అయ్యాడు. టిపూ ప్రజల సంక్షేమంలో రాజ్యక్షేమం, రాజు సంక్షేమం దాగుందన్న సత్యాన్ని, అర్ధం చేసుకున్న టిపూ రాజ్యభిషేకం రోజుననే, ' మిమ్ముల్ని వ్యతిరేకించినట్లయితే నేను నాస్వర్గాన్ని, నాజీవితాన్ని, నాసంతోషాన్ని కోల్పోవచ్చు. నా ప్రజల సంతోషంలోనే నా సంతోషం. నా ప్రజల సంక్షేమంలోనే నా సంక్షేమం ఇమిడి ఉంది. నాకిష్టమైందల్లా మంచిదని నేను భావించను. నా ప్రజలకు ఏది ఇష్టమో దానిని నా అభిష్టంగా భావిస్తానని ' టిపూ ప్రకటించాడు.

ఒకవైపు టిపూను దెబ్బతీయడానికి అదను కోసం ఎదురు చూస్తున్న స్వదేశీ శత్రువులు, మరొకవైపు పరాజయాల పరంపరతో రగిలిపోతున్న విదేశీ శత్రువతో మైసూరు రాజ్యం చుట్టుముట్టబడి ఉండటంతో, శ్వాస పీల్చుకోవటానికి కూడా తీరిక లేనప్పటికీ, టిపూ ప్రజారంజకమైన పాలనను అందిస్తూ, ప్రజల ఆర్ధిక వ్యవమారాలలో ఆయన చూపిన శ్రద్ధను గమనించిన ఆంగ్లేయాధికారి గ్రాంట్, టిపూ చర్యలను ప్రశంసిస్తూ టిపూ తన రాజ్యం యొక్క ఆర్థిక వ్యవహారాలను నిర్వహించిన తీరు ఉదాహరణగా నిలచిపోతుందని అనటం విశేషం. పాశ్చాత్య సాంకేతిక పరిజ్ఞానాన్ని అన్ని రంగాలకు వర్తింపచేసాడు. ప్రభుత్వ విభాగాలలో ప్రజలకు సంబంధించిన అన్ని రంగాలలో పలు విప్లవాత్మక మార్పులు చేసాడు. స్వదేశంలోనే కాకుండా, విదేశాలలో కూడా పరిశ్రమలను స్థాపించి అభివృద్ధిపర్చాడు. పలు ప్రాంతాలనుండి చేతి వృత్తి కళాకారులను, నిపుణలను రప్పించి ప్రజలకు శిక్షణ ఇప్పించాడు. అభివృద్ధి పథకాలను ఆవిష్కరింపచేసి సమర్ధవంతంగా అమలుజరిగేలా జాగ్రత్తలు తీసుకున్నాడు. నూతన తరహా సహకార బ్యాంకులను ఏర్పాటు చేసాడు. సంపన్న వర్గాల పెత్తనం తగ్గించేందుకు చర్యలు తీసుకున్నాడు. పేద వర్గాలను పొదుపు వైపుకు ఆకర్షించేందుకు తక్కువ మొత్తాలను లాభాలను ప్రకటించాడు. పొదుపును, మదుపును ప్రోత్సహించాడు. తూనికలు - కొలతల వ్యవస్థను ఆధునీకరించాడు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించి ఎగుమతులను చేపట్టాడు. నానికా వ్యాపారాన్ని వృద్ధిచేసాడు. విదేశాలతో మంచి సంబంధాలను ఏర్పరచుకొని ఎగుమతులు - దిగుమతుల వాణిజ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాడు. విదేశీ వర్తకాన్ని ప్రోత్సహించాడు. వర్తక, వాణిజ్య పారిశ్రామిక రంగాలలో ప్రభుత్వ పాత్రను అధికం చేస్తూ , ప్రభుత్వ వ్యాపార సంస్ధను (State Trading Corporation.) ఏర్పాటు చేసాడు. వ్యవసాయ రంగాన్ని ఎంతగానో ప్రోత్సహించాడు. నీటి పారుదల సౌకర్యం కల్పించేందుకు అధిక శ్రద్ధ వహించాడు. నాడు కావేరి నది మీద ఎక్కడయితే ప్రాజెక్టు కట్టాలని ఆయన ఉద్దేశించాడో, ఈనాడు కృష్ణరాయనగర్ ఆక్కడే నిర్మాణమైంది. పంట సిరులు అందించే రైతుకు భూమి మీద హక్కును కల్పించాడు. బంజరు భూములను మాగాణులుగా మార్చే రైతు, మూడు సంవత్సరాల పాటు పన్నులు చెల్లించాల్సిన అవసరం లేదన్నాడు. పన్నుల వసూలుకు ప్రభుత్వ ఉద్యోగులను నియమించాడు. వ్యవసాయ పనిముట్ల కొనుగోలు కోసం రైతులకు రుణ సౌకర్యం కల్పించాడు. టిపూ జనరంజక పాలనలో ప్రజలు సుఖశాంతులతో జీవించారు. ఈ విషయాన్ని ప్రముఖ చరిత్రకారుడు జేమ్స్ మిల్ తన History of British India లో, 'భారతదేశంలోని ఇతర ప్రాంతాల ప్రజలందరి కంటే టిపూ రాజ్యంలోని ప్రజలు సంతోషంగా ఉన్నారు. పంటలు బాగా పండాయి' అని పేర్కొన్నాడు.

ప్రాక్-పశ్చిమ దేశాల సామాజిక, సాంకేతిక పరిజ్ఞానాన్ని సంతరించుకున్న టిపూ సాంద్రాయక ప్రభుత్వ పాలనకు భిన్నంగా, ప్రజలకు ఉత్తమ సేవలను అందచేసే ఆధునిక పద్ధతులను ప్రవేశ పెట్టినతొలి స్వదేశీ పాకుడిగా ఖ్యాతి గడించాడు. ప్రభుత్వ యంత్రాగాన్ని పలు మార్పులకు గురిచేసాడు. టిపూపాలన ఆశ్చర్యంగా అత్యంత ఆధునిక సూత్రాలకు అనుగుణంగా సాగిందంటూ ప్రముఖ ఆంగ్లేయ రచయిత ఫెర్నాండజ్ తన 'Storm Over Srirangapatnam' లో ప్రశంసించాడు. ప్రజలకు నష్టం కలిగించే శక్తుల పట్ల చాలా కఠినంగా వ్యవహరించాడు. ప్రజలకు ఎవరు శత్రువులో వారు తనకూ శత్రువులన్నాడు. నా ప్రజలతో ఎవరు కలహిస్తారో, వారో నాతో యుద్ధం ప్రకటించినట్లు, అని టిపూ విస్పష్టంగా ప్రకటించాడు.

పూర్వీకుల సాంప్రదాయలను గౌరవిస్తూనే పలు ప్రజోపయోగకర సంస్కరణలకు టిపూ అంకురార్పణ చేశాడు. సంస్కరణల అమలు విషయంలో వ్యక్తిగత కష్ట నష్టాలను కూడా ఖాతరు చేయలేదు. వ్యభిచారం, బానిసత్వం, బహు భర్తృత్వం, మధ్యపానాన్ని నిషేధించాడు. మలబారు మహిళలు నడుం పైభాగాన ఎటువంటి ఆఛ్ఛాదన లేకుండా అర్ధనగ్నంగా తిరగటం గమనించి, మహిళలంతా రవికలు ధరించాలని ఆజ్ఞలు జారీ చేశాడు. మహిళలకు అవసరమగు బట్టను కూడా ఉచితంగా అందజేశాడు. ఈ అజ్ఞలను ధిక్కరించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాడు. నరబలులను నిషేధించాడు. ఫకీర్లు - సన్యాసులు మాదక ద్రవ్యాలను తీసుకోవటం తీవ్రమైన నేరంగా పరిగణించాడు. ఆనాథలైన బాలికల క్రయవిక్రయాలు శిక్షారమైన తీవ్ర నేరాలుగా ప్రకటించి, పొగాకు సేవనం అనారోగ్యకరమని నిషేధించాడు. దుబారాను తగ్గించాలని, వ్యక్తి తన సంపాదనలో ఒకశాతం కంటే ఎక్కువ విలాసాలకు ఖర్చుచేయరాదని అధికారులకు ఆజ్ఞలు జారీ చేసాడు. అంగ వికలాంగులకు, అంధులకు ఆత్మస్థైర్యం కలుగ చేసేందుకు పలురకాల సహాయక చర్యలు అమలుచేశాడు. చిన్న, చిన్న నేరాలకు పాల్పడిన రైతులకు విధంచే సమాజానికి ఉపయోగపడాలని భావించిన టిపూ శిక్షా విధానాన్ని సంస్కరించాడు. గతంలోలా జరిమానా విధించడాన్ని తొలగించి, జరిమానా సొమ్ముకు బదులుగా, గ్రామ పొలిమేరల్లో మొక్కలను నాటాలని, ఆ మొక్కలకు సక్రమంగా నీళ్ళు పోస్తూ, బాగా పెరిగేంత వరకు సంరక్షణ బాధ్యతలను నిర్వహించాలని 1792లో శాసనం చేశాడు.

టిపూ 17 సంవత్సరాల పాటు సాగించిన పరిపాలనలో అత్యధిక సమయం తన రాజ్యాన్ని కబళించాలని అనునకుంటున్న బ్రిటీషర్లను, నిజాం నవాబు, మరాఠాలను ఎదుర్కొంటూ గడిపినప్పటికీ, స్వదేశీ వ్యవహారాలను చక్కదిద్దుకుంటూనే, అంతర్జాతీయ వ్యవహారాలను కూడా దక్షతతో నిర్వహించి చరిత్రకారుల ప్రసంశలను అందుకున్నాడు. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులను తరిమి కొట్టేందుకు పొరుగున ఉన్న నిజాం నవాబు, మరాఠా నాయకులు ఏకమై ఐక్యసంఘటనగా ఏర్పడేందుకు కలసి రావాల్సిందిగా కోరాడు. బలమైన శక్తిగా ఎదుగుతున్న మైసూరు రాజ్య ప్రాభవ వైభవాన్ని సహించలేని స్వదేశీపాలకులు, ఆయనకు తోడ్పాటు, ఇవ్వకపోవటంతో విదేశీయుల వైపు దృషి సారించాడు. 'శత్రువు శత్రువు, మిత్రుడు', అనే రాజకీయ సూత్రీకరణను అనుసరిస్తూ, తొలుత ఫ్రెంచ్వారిని, ఆ తరువాత టర్కీ, అఫ్ఘనిస్తాన్ ఇరాన్, దేశాధినేతల స్నేహహస్తం కోరాడు. టిపూ వ్యవహార దక్షత వలన ఈ దేశాధినేతలనుండి అనుకూల స్పందన లభించింది. ఆ నాడు అంతర్జాతీయ రంగాన బ్రిటీషర్ల ప్రభ వెలిగి పోతున్నందున, కీలకమైన థలో టిపూకు సహాయం లభించలేదు.

బ్రిటీషర్లకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి ఇతర దేశాల స్నేహహస్తం కాంక్షించినట్లుగానే, దేశీయ వర్తక, వాణిజ్యాలు, ఎగుమతులు, దిగుమతులు, స్వదేశీ పరిశ్రమలు, ఆధునిక ఆయుధాల తయారికి అవసరమగు సాంకేతిక పరిజ్ఞానాన్ని సంపాదించేందుకు విదేశాలతో వాణిజ్య సంబంధాలను పటిష్ట పర్చేందుకు, టిపూ బుద్ధి కుశలతతో వ్యవహరించి విజయం సాధించాడు. కచ్, మస్కట్, పెరూ, ఒర్మాజ్,

ఆంగ్లేయులకు ముచ్చెమటలు పట్టించిన యోధుడు

టిపూ సుల్తాన్ (1755-1799) అమరుడైన రోజు మే నాలుగు.

జిద్దా, బసరా, ఎడెన్, దేశాలలో వర్తక - వాణిజ్య కేంద్రాలను ఏర్పాటు చేయటమే కాక, చైనా, ఫ్రాన్స్, టర్కీ, ఇరాన్ లాంటి దేశాలతో మంచి సంబంధాలు నెలకొల్పాడు. అమెరికా వర్తకులను ఆహ్వానించాడు. స్వదేశీ వస్తువుల ఎగుమతులను ప్రోత్సహించాడు. విదేశీ వర్తకం ఏమేరకు చేసినా బ్రిటీషర్ల వస్తువుల వాడకాన్ని ఆయన అంగీకరించలేదు. వలస పాలకుల వస్తులన్నిటినీ టిపూ నిషేదించాడు. మైసూరు రాజ్యంలోకి ఇంగ్లాడ్ వస్తువులను రానివ్వలేదు. ఇగ్లాండు వర్తకుల నుండి ఎటువంటి వస్తువులను కొనరాదంటూ, ప్రభుత్వ వ్యాపార ప్రతినిధులకు ప్రత్యేక ఆదేశాలను జారీచేశాడు. ఈ మేరకు ఆనాడే టిపూ విదేశీవస్తువుల బహిష్కరణకు శ్రీకారం చుట్టాడు. వర్తక వాణిజ్యాభివృద్ధితో పాటు విదేశాలలో కర్మాగారాలను స్థాపించేందుకు విదేశీనేతలను అంగీకరింప చేయటంలో టిపూ విజయం సాధించాడు. స్వదేశంలో పరిశ్రమల స్ధాపనకు ప్రోత్సాహకాలు ప్రకటించాడు. స్వదేశీ పరిజ్ఞానానికి విదేశీ సాంకేతిక పరిజ్ఞానం జోడించి రాకెట్ల నిర్మాణానికి ప్రయత్నాలు చేశాడు.

టిపూ విద్యాధికుడు కావటమే కాకుండా, సాహిత్యాభిలాషిగా కూడా పేర్గాంచాడు. కన్నడ, తెలుగు, మరాఠి, అరబ్బీ, పర్షియన్, ఉర్దూ, ఫ్రెంచ్, భాషలను నేర్చుకున్నాడు. పండితులను గౌరవించటం, సాహిత్య సభలను నిర్వహించటం, గ్రంధాలను రాయించటం పట్ల టిపూ ఎంతో ఆసక్తి చూపాడు. ఆయన స్వయంగా పలు గ్రంధాలు రాశాడు. ఆయన స్వతం గ్రంధాలయం విలువైన 2వేల పుస్తకాలతో నిండి ఉండేది. టిపూ గ్రంధాలలో మొగల్చక్రవర్తి ఔరంగజేబు స్వదస్తూర్తితో రాసిన ఖురాన్ కూడా ఉంది. నిరంతరం రాజకీయాలు, పోరాటాలు, యుద్ధాలలో మునిగి తేలుతూ కూడా ప్రతిరోజూ ఏదో ఒక పుస్తకాన్ని కొంతసేపన్నా చదవనిదే టిపూ విశ్రమించేవాడు కాదట.

టిపూ స్వయంగా 'Fauji Akhbar అను ఉర్దు వారపత్రికను 1793లో ప్రారంభించి జీవిత చరమాంకం వరకు నడిపాడు. ఈ పత్రిక టిపూ సైన్యానికి సంబంధించిన సమాచారం మాత్రమే అందించేది కావటంతో సామాన్య ప్రజల వరకు అది చేరలేదు. టిపూ స్వయంగా 'జాకోబియన్ క్లబ్' అను సంస్థను ప్రారంభించి, ఆ సంస్థ ప్రారంభోత్సవం సందర్భంగా మొక్క నాటుతూ, ఆ మొక్కకు ' స్వేచ్ఛావృక్షం (Tree of Liberty) అని నామకరణం చేయటమే కాకుండా తనను తాను మైసూరు మైసూరు పౌరుడుగా (Tipu citizen of mysore) పిలుచుకున్నాడు. ఒక రాజరిక వ్యవస్థకు చెందిన పాలకుడు ఈ విధంగా ప్రజాస్వామిక భావన ప్రకటించడం విశేషం.

ప్రజలను విద్యావంతులు చేయటానికి టిపూ ప్రత్యేక చర్యలు తీసుకున్నాడు. విద్యను నిర్బంధం చేసి, ఉచిత విద్యను ప్రవేశ పెట్టాడు. పలు విద్యాలయాలను ఏర్పాటు చేయించాడు. రాజధాని శ్రీరంగపట్నంలో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని టిపూ సంకల్పించాడు. ఈ విశ్వవిద్యాలయానికి JAMIAL UMUR అని నామకరణం చేయాలని ఉవ్విళ్ళూరాడు. ఈ విశ్వవిద్యాలయంలో భారతీయ విజ్ఞానంతో పాటుగా, పాశ్చాత్య విజ్ఞానాన్ని బోధించాలని, మానవీయ, సాంకేతిక విద్యాభ్యాసానికి అగ్రస్థానం కల్పించాలని ఆశించాడు. ఆ మైసూరు సూర్యుడు ఆకస్మికంగా అస్తమించటంతో విశ్వవిద్యాలయం ఏర్పాటు కలగానే మిగిలి పోయింది.

టిపూ సుల్తాన్ ఇస్లాం ధర్మానురక్తుడు. టిపూ ఖురాన్ గ్రంధంను చాలా క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. నిత్య జీవితంలోని సమస్యలకు ఖురాన్ గ్రంధం నుండి ప్రవచనాలను అతి సునాయసంగా ఉల్లేఖిస్తూ, పరిష్కార మార్గాలు సూచించటంలో టిపూ ఆసక్తి చూపాడు. స్వమతం పట్ల అభిమానం గల ప్రభువు తప్ప, ఆయన మత దురభిమాని కాదు. టిపూ మతాతీతంగా వ్యవహరించాడు. ప్రజల మత విశ్వాసాలలో కలుగజేసుకోవద్దని అధికారులకు ఆయన స్పష్టమైన ఆదేశాలను జారీచేశాడు. బహుళమతాలు, జాతుల ప్రజలు సహజీవనం సాగిస్తున్న రాజ్యంలో అన్ని మతాల ప్రజల పట్ల సమభావన చూపడం టిపూ ప్రత్యేకత. ప్రతి ఒక్కరి మత సాంప్రదాయాలను ఆయన గౌరవించారు. నైతిక విలువలకు భంగకరం కానంతవరకు ఏ మత సాంప్రదాయాలను ఆయన పట్టించుకోలేదు. ప్రజలకు సరైన న్యాయం ప్రసాదించేందుకు, న్యాయ స్థానాలలో అన్ని మతాలకు చెందిన న్యాయాది కారులను నియమించాడు. ఫిర్యాదులను, సమస్యలను వ్యక్తిగత చట్టాలను అనుసరించి విచారించమన్నాడు. ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులతో పోరాడుతున్నా క్రైస్తవ మతాచారులపట్ల ఎంతో గౌరవం, ఆదరణ చూపాడు. మసీదు-మందిరాల మధ్యన టిపూ తేడా చూపించ లేదు. 1791-92లో మైసూరు రాజ్యం మీద దాడి జరిపిన మరాఠాలు శృంగేరి పీఠానికి చెందిన విలువైన వస్తువులను, ఆస్తిపాస్తులను దోచుకున్నారు. ఆలయంలోని శారదామాత విగ్రహాన్ని కూడా పెకిలించి బయటకు విసిరివేశారు. ఈ సంఘటనను శృంగేరి పీఠాధిపతి టిపూకు తెలుపగా, జరిగిన సంఘటనకు బాధపడుతూ, పీఠాధిపతి ఒక లేఖ రాస్తూ, 'పవిత్ర స్థలం పట్ల పాపం చేసిన వ్యక్తులు అందుకు ప్రతిఫలాన్ని అనుభవించక తప్పదని' ఆగ్రహం వ్యక్తం చేశాడు. టిపూ అంతటిలో సరిపెట్టుకోకుండా, ఆలయ పునరుద్ధరణకు సహాయం చేశాడు. ఈ ఆలయమేకాదు, మైసూరు రాజ్యంలో గల పలు ఆలయాలకు గ్రాంటులను, ప్రత్యేక నిధులను సమర్పించాడు. ఈ మేరకు ఆయన 156 ఫర్మానాలు జారీచేశాడు. ప్రముఖ శృంగేరిమఠం స్వామిజీతో పలు ధార్మిక, సామాజిక విషయాలను ప్రస్తావిస్తూ, కన్నడంలో టిపూ 30 లేఖలు వ్రాశాడు. ప్రసిద్ధి చెందిన లక్ష్మినాధస్వామినిలయం (కలాల), నారాయణస్వామి ఆలయం (మేల్కోట్), శ్రీ కంఠేశ్వర ఆలయం, నజుండేశ్వరి ఆలయం (నంజూగూడ్) తదితర ఆలయాలకు అవసరమగు వెండి, బంగారు పాత్రలు, ఆభరణాలు, ఖరీదైన దుస్తులను టిపూ అందచేశాడు. తన తండ్రి హైదర్ అలీచేత శంఖుస్థాపన చేయబడిన కంజీవరం గోపురాలయం నిర్మాణాన్ని ఎంతో శ్రద్ధతో టిపూ పూర్తి చేశాడు. టిపూ దిండిగల్ కోటమీద దాడి చేసినప్పుడు కోటలోని ఆలయానికి నష్టవాటిల్లకుండా ఫిరంగిదళం దాడులు జరపాలని, తన సైనికులకు, సైనికాధికారులకు ఆదేశాలు జారీ చేశాడు. టిపూ నివాసగృహానికి సమీపాన ఒకవైపు మసీదు, మరొకవైపున శ్రీరంగనాధస్వామి ఆలయం ఉన్నాయి. నమాజుకు రమ్మని మసీదు నుండి వినపడే పిలుపుకు ఆయన ఎంతటి ప్రాధాన్యం యిచ్చేవాడో శ్రీరంగనాధస్వామి ఆలయం నుండి వినవచ్చే జేగంటలకు అంతే ప్రాముఖ్యం ఇచ్చాడు. సమాజంలోని కొందరు వ్యక్తులు సాగించే కిరాతక చర్యలను ఆ వ్యక్తికి చెందిన సాంఘిక జనసముదాయానికి అంటగట్టడాన్ని ఆయన తీవ్రంగా పరిగణించాడు. తప్పుచేసిన వ్యక్తిని మాత్రమే నిందించాలి తప్ప, ఆ వ్యక్తికి సంబంధించిన యావత్తు సమాజాన్ని తప్పు పట్టడం అహేతుకం అన్నాడు. టిపూ సైన్యంలోని 19మంది సేనాధిపతులలో 10 మంది, 13మంది మంత్రులలో ఏడుగురు హిందువులని శ్రీ బి.యన్. పాండే తన గ్రంధంలో వెల్లడించారు.

టిపూ సుల్తాన్ మత సామరస్యాన్ని ఎంతగా పాటించినా, ఈ గడ్డను ఆక్రమించుకున్న బ్రిటీషర్లు, ముస్లిం వ్యతిరేకతను నింపుకున్న స్వదేశీ చరిత్రకారులు, టిపూను మతోన్మాదిగా చిత్రించారు. టిపూ బలవంత మత మార్పిడికి పాల్పడి, తీవ్ర వత్తిడిని తీసుకొచ్చినందున మతాంతీకరణ యిష్టంలేని మూడు వేల మంది బ్రాహ్మణులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని ఆరోపిస్తూ, కలకత్తా విశ్వవిద్యాలయం సంస్కృత విభాగం అధిపతి డా॥హరిప్రసాద్ శాస్త్రి తాను రాసిన మెట్రిక్యులేషన్ స్థాయి చరిత్ర పాఠ్యపుస్తకంలో పేర్కొన్నారు. ఈ పుస్తకం బెంగాల్, అస్సాం, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల లోని ఉన్నత పాఠశాల విద్యార్ధుల చరిత్ర పాఠ్య గ్రంధంగా చలామణీ అయ్యింది. ఈ విషయం చాలకాలం తర్వాత ప్రఖ్యాత చరిత్ర పరిశోధకుడు డా॥ బి.యన్. పాండే దృష్టికి 1928-29లో రాగా ఆయన విస్తృత పరిశోధన జరిపారు. అరోనణలు చేసిన డా॥హరిప్రసాద్ తన అభియోగాలకు అధారాలు చూసకుండా, కనీసం డాక్టర్ పాండే ప్రశ్నలకు సమాధానమివ్వకుండా ముఖం చాటేయడంతో, ఈ విషయాన్ని ఆయన కలకత్తా విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ దృష్టికి తీసుకురాగా, విశ్వవిద్యాలయం సూచించిన పాఠ్య గ్రంధాల జాబితా నుండి శ్రీ శాస్త్రి గ్రంధాన్ని తొలగించారు.

చిన్ననాటనే అసమాన ధైర్యసాహసాలతో తండ్రికి తగిన తనయుడన్పించుకున్న టిపూ, పలు విజయాలను సాధించాడు. మలబారు ఆక్రమణతో ప్రారంభమైన ఆ యుద్ధవీరుని జీవితం అటు ఈస్ట్ ఇండియా కంపెనీతో ఇటు స్వదేశీపాలకులైన నిజాం, మరాఠాలతో పోరు చేస్తూ ముందుకుసాగింది. చివరి శ్వాస వంకు ఈస్ట్ ఇండియా పాలకులను మాతృదేశం నుండి తరిమి వేయటానికి అవిశ్రాంతంగా పోరాడిన ఏకైక స్వదేశీ పాలకుడిగా టిపూ సుల్తాన్ చిరస్మరణీయమైన ఖ్యాతిగాంచాడు. తండ్రి నుండి రాజ్యాధికారం పొందిన తరువాత టిపూ తన రాజ్యాన్ని ఉత్తరాన కృష్ణానది నుంచి, దక్షిణాన దిండిగల్ వరకు అంటే సుమారు 400 మైళ్ళు పొడవున, పశ్చిమాన మలబారు నుంచి, తూర్పున తూర్పు కనుమల వరకు సుమారు 300 మైళ్ళ విస్తరించగలిగాడు. అసూయా ద్వేషాలతో రగిలి పోతున్న నిజాం నవాబు, మరాఠాలు ఏకం కావటమే కాక ఈస్ట్ ఇండియా కంపెనీ పాలకులతో చేతులు కలిపారు. చివరకు శ్రీరంగపట్నం ముట్టడి ప్రారంభమైంది. కర్నాటక వైపు నుండి జనరల్ హారిస్, కూర్గ్ నుండి జనరల్ స్టూవర్ట్, హైదరాబాదు నుండి లార్డ్ వెల్లస్లీ, దక్షిణం వైపునుండి కల్నల్ రోడ్, కల్నల్ బ్రౌన్ చుట్టు ముట్టారు. నిజాం, మరాఠా పాలకులు, పాలెగాళ్ళు, వెల్లస్లీ కలలను నిజం చేయడానికి కంపెనీ సైన్యాలకు తోడుగా నిలిచారు.

1799 మే మాసం 4వ తేదిన, భయంకరమైన యుద్ధం జరిగింది. టిపూ ఎంతటి నిర్దుష్ట చర్యలు తీసుకున్నా, అంతర్గత శత్రువులను కనిపెట్టలేక పోయాడు. టిపూ దివాన్ మీర్ సాధిక్ రాజ్యకాంక్షతో బ్రిటీషర్లతో చేతులు కలిపాడు. టిపూ రాజ్యంలోని మరికొందరు పాలెగాళ్ళు బ్రిటీషర్లకు మిత్రులయ్యారు. విర్ సాధిక్ స్వామి ద్రోహం వలన, శత్రు సైన్యం కోటలోకి సునాయాశంగా ప్రవేశించింది. శత్రువు కోటలోకి ప్రవేశించటంతో టిపూ సైన్యాలను కలకలం ప్రారంభమైంది. బ్రిటీష్ సైన్యం అన్నివైపుల నుండి చుట్టుముట్టింది. స్వదేశీ పాలకుల కుట్రలు, కుయుక్తులు, ఎత్తులు, ఎత్తుగడలతో సాగుతున్న వలసపాలకులు సాగిస్తూన్న యుద్ధాన్ని, స్వామిద్రోహులు చేసిన విద్రోహం వలన శత్రుదుర్భేధ్యమైన కోటలోకి శతృసైన్యాలు భారీ సంఖ్యలో జొరబడిన విషయాన్ని ఆయన గ్రహించేలోగా పరిస్థితులు చేతులు దాటిపోయాయి. ఆ సమయంలో కోట నుండి తప్పించుకోమని మంత్రులు నచ్చచెప్పినా వినకుండా, విజయమో లేక వీరస్వర్గమో తేల్చుకోవాలని టిపూ నిర్ణయించుకున్నాడు. "నక్కలాగా వంద సంవత్సరాలు బ్రతికే కంటే సింహంలా ఒక్క రోజు బ్రతికినా చాలు" అంటూ టిపూ శత్రు సైన్యాల వి?ద విరుచుకుపడ్డాడు. శతృసైన్యాలు, ఆంగ్లేయాదికారులు టిపూను సమీపించడానికి భయపడేంతగా రణభూమి అంతటా తానై కన్పిస్తూ, శతృసైన్యాలలో భయోత్పాతం కల్గించాడు. శత్రు సంహారం చేస్తూ సాగుతున్న టిపూకు అనూహ్యమైన రీతిలో తుపాకి గుండొకటి దూసుకు వచ్చి తాకటంతో ఆయన నేలమీదకు వొరిగిపోయాడు. బాధను పళ్ళ బిగువున భరిస్తూ, లేచి నిల్చోడానికి శత విధాల ప్రయత్నించి విఫలమయ్యాడు. అప్పటికే టిపూ సైన్యం భారీ సంఖ్యలో హతమైంది. సూల్తాన్ను రక్షించుకునేందుకు కనీస సహాయం కూడా అందని పరిస్థితి. ఆ సమయంలో కూడా, ఒక వైపు శరీరంలో రక్తమంతా భూమిని తడిపేస్తున్నా నీరసం ఆవహిస్తున్నా క్రమంగా ప్రాణం పోతున్నా టిపూ తన చేతిలోని ఖడ్గాన్ని మాత్రం వదల లేదు. ఆ సమయంలో యుద్ధ వాతావరణం కొంత తగ్గు ముఖం పట్టంది. బ్రిటీష్ సైనికులకు అడ్డులేకపోయింది. అందినంత అంది పుచ్చుకునే అవకాశం లభించింది. టిపూ నేలకొరిగిన ప్రాంతంలో తన చేతిలోని ఖడ్గాన్ని వదల లేదు. ఆ సమయంలో యుద్ధ వాతావరణం కొంత తగ్గు ముఖం పట్టింది. బ్రిటీష్ పైనికులకు అడ్డు లేకపోయింది. అందినంత పుచ్చుకునే అవకాశం లభించింది. టిపూ నేలకొరిగిన ప్రాంతంలో ఆయన ఖడ్గం, ఆయన ధరించిన బెల్ట్ మీద పొదిగిన బంగారాన్ని, వజ్రాలను గమనించిన ఓ సైనికుడు వాటిని ఊడబెరుక్కోడానికి టిపూను సమీపించాడు. శత్రుసైనికుడు సమీపిస్తున్నాడని గమనించి టిపూ చివరి దశలో కూడా శరీరంలో ఉన్న బలాన్నంతా కూడదీసుకొని ఆ సైనికుడ్ని తన కరవాలానికి ఎరచేసాడు. అస్తమించాడని భావించిన వ్యక్తి అకస్మాత్తుగా కత్తి దూయటంతో కంగారు పడిన కంపెనీ సైనికుడు టిపూ మీద తుపాకి గుళ్ళను కురిపించాడు. టిపూ సుల్తాన్ గాయపడి కూడా విక్రమించటం చూసిన సైనికులు టిపూ మీద విచక్షణా రహితంగా గుండ్ల వర్షం కురిపించారు. ఆ గుండ్ల వర్షంతో అసమాన యోధుడు టిపూ సుల్తాన్, 1799 మే మాసం 4న తేది సాయంకాల సమయాన కన్ను మూసాడు.

టిపూ సుల్తాన్ ప్రాణాలు వదలిన ఆరు గంటల వరకు ఆయన మరణించిన వార్త శత్రువుకు తెలియరాలేదు. చివరకు బ్రిటీష్ సైనిధికారి జనరల్ హారిస్, తన సాయుధ బలగాలను, టిపూ బంధువులు, సేవకులకు వెంటబెట్టుకొని మృత వీరుల గుట్టలలో టిపూ కోసం వెతులాట ప్రారంభించాడు. చివరకు విశ్వాసపాత్రులైన సైనికుల మృతదేహాల మధ్యన విగత జీవుడైన టిపూ కన్పించాడు. టిపూ భౌతికకాయాన్ని చూసి కూడా మరణాన్ని బ్రిటీష్ అధికారులు నిర్ధారించు కోలేక పోయారు. ఆ వీరుడు మరణించటమా అంటూ స్వజనులు నమ్మలేకపోయారు. టిపూ బ్రతికి ఉండి, ఒక్కదుటున లేచి లంఘిస్తే అమ్మో అనుకుంటూ భయపడిన కంపెనీ బలగాలు టిపూ మృతదేహాన్ని సమీపించేందుకు సాహసించ లేకపోయాయి. టిపూ మృదేహం చుట్టూతా సాయుధులైన సైనికులను నిల్చోపెట్టి, ఏక్షణాన్నై తుపాకులు గర్జించేందుకు వీలుగా టిపూకు గురిపెట్టించి మృతదేహాన్ని సమీపం నుండి పరిశీలించి, టిపూ మరణాన్ని దృవపర్చుకున్నారు. ఆతరువాత టిపూ మరణించాడని నిర్ధారించుకుని, ఆనందం పట్టలేక కేరింతులు కొడుతూ, 'ఈ నాటి నుండి ఇండియా మనది' (Now India is Ours) అని జనరల్ హారిస్ ప్రకటించాడు. టిపూ మీద విజయం సాధించాక జరిగిన విందులో ఆంగ్లేయాధికారి Thomas Minro, "We can easily capture all of India but Tipu is the only hurdle" అన్నాడంటే టిపూ బ్రిటీషర్ల దురాక్రమణను ఎంతగా బలంగా ఎదుర్కొన్నాడో ఆయన వారి దురాక్రమణకు ఎంతగా అవరోధం అయ్యాడో, బ్రిటీషర్ల పురోగతిని టిపూ ఎంతగా నిలువరించాడో ఈ మాటల వలన అవగతం అవుతుంది.

ఈ విధంగా బ్రిటీషర్లతో కదన రంగాన పోరాడుతూ, రణ భూమిలోనే చివరి శ్వాస వదలిన స్వదేశీ పాలకులలో టిపూ ప్రధముడని చరిత్ర ఆయనను కీర్తించింది. . (.."Tipu Sultan was the single brave hero of Indian Histroy who fighting the Britishers met his martydom in the battle field..." Prof.Jaya Prakash ప్రజల మనస్సులలో టిపూ ఎర్పరచుకున్న సుస్థిర స్థానాన్ని గమనించిన గవర్నర్ జనరల్ లార్డ్ వెల్లస్లీ బ్రిటీష్ సైన్యాధికారులకు ఇచ్చి విందులో మాట్లాడుతూ, 'మిత్రులారా మిమ్మల్ని నన్ను ఈ ప్రపంచ మర్చి పోవచ్చు. అయితే టిపూ స్మృతులు కలకాలం నిలచిపోగలవు' ..(.."I fear my friends that Tipu's memor will live long after the world has ceased to remember you and me...") అని ఘనంగా నివాళులు అర్పించటం విశేషం. శత్రువు చేత కూడా ఘనమైన నివాళులు, ప్రశంసలు అందుకున్న టిపూ లాంటి స్వదేశీ పాలకులు భారతదేశ చరిత్రలో అరుదు. చివరి నెత్తురు బొట్టు నేలరాలే వరకు బ్రిటీషర్లతో పోరాడి, భారతదేశం గర్వించదగిన ముద్దుబిడ్డగా ఖ్యాతిగాంచి టిపూ సుల్తాన్ చరిత్రపుటలలో అరుదైన శాశ్వత స్థానం పొందాడు.

టిపూ కన్నుమూసాక బ్రిటీష్ కూటమిలోని సైన్యాలకు పట్టపగ్గాలు లేకుండా పోయాయి. టిపూ రాజ్య రాజధాని నగరమైన శ్రీరంగపట్నం మీద బ్రిటీష్, నిజాం, మరాఠా సైనికలు విజృంభించారు. ఈ విజృంభణ మూడు రోజుల పాటు యధేచ్ఛగా సాగింది. శ్రీరంగపట్నం ప్రజలను శత్రు సైనికులు అన్ని విధాల దోచుకున్నారు. టిపూ కుటుంబీకులతో సహా, సామాన్య ప్రజలను శారీరంగా, మానసికంగా హింసల పాల్జేసాయి. స్త్రీలు, వృద్ధులు, పిల్లలను బేదం లేకుండా బ్రిటీషర్లు శ్రీరంగపట్నం వాసుల మీద అత్యాచారాలకు, అంతులేని దోపిడికి పాల్పడి, ముప్పు తిప్పలు పెట్టి, తమను మట్టి కరిపించిన టిపూ సుల్తాన్ మీదనున్న కసిని భయంకరంగా తీర్చుకున్నాయి. శ్రీరంగపట్నాన్ని స్మశానవాటిక చేసిగాని ఆ సైనికులు అక్కడనుండి నిష్క్రమించలేదు. ఈ అకృత్యాలను, కర్ణాటక ప్రభుత్వం మాజీ మంత్రి, చరిత్రకారుడు జనాబ్ మహమ్మద్ మొయినుద్దీన్ రాసిన 'శ్రీరం గపట్నం అఫ్టర్ డాన్' గ్రంథంలో సవివరంగా పేర్కొన్నారు.



-సయ్యద్ నశీర్ అహమ్మద్,
+91 9440241727.

సంతి మహేష్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ అభినందనలు

కరీంనగర్, మే4:(నేటినిజం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా నూతనంగా నియా మకమైన సంతి మహేష్ సోమవా రం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. తన నియామకానంతరం తొలిసా రిగా మంత్రిని కలిసిన మహేష్, పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బండి సంజయ్ సంతి మహేష్‌ను శాలువాతో సత్కరించి, ప్రత్యే కంగా అభినందనలు తెలియజేశా రు. అనంతరం వారు పార్టీ బలోపేతం, దళిత వర్గాల సమ స్యల పరిష్కారంపై చర్చించారు. ప్రధాని మోదీ నాయకత్వంలో దళితుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలని బండి సంజయ్ సూచించారు. సంతి మహేష్ నాయకత్వంలో ఎస్సీ మోర్చా మరింత ఉత్సాహంతో పని చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వారి వెంట బీజేపీ నేత చిక్కుడు మల్లేశం ఉన్నారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: **BAISA DEVADAS.**
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com